# ప్రజల గొంతుక మల్లికార్జున ఖర్గే..

– ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..



**వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రజా సమస్యల పై పార్లమెంట్ లో అలుపెరగని పోరాటం చేస్తున్న మహానేత ప్రజా గొంతుక మల్లికార్జున ఖర్గే అని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని బెంగళూరులోని ఆయన నివాసంలో మాజీ సీఎం వీరేంద్ర పాటిల్ కుమారుడు కైలాష్నత్ పాటిల్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల బి నారాయణ్ రావు, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజ్ గోపాల్ రెడ్డి తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పార్లమెంట్ లో కాంగ్రేన్ పక్షాన తన గొంతుక వినిపిస్తున్నడన్నారు. మతతత్వ రాజకీయాలను దీటుగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. గాంధీ కుటుంబానికి అండగా నిలబడి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గట్టి పోటీ ఇచ్చి మంచి ఫలితాలను రాబట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఖర్గే నాయకత్వంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సీఎం ధారాంసింగ్ కుమారులు జీవరాగి ఎమ్మెల్యే డా,,. అజయ్ ధారాంసింగ్ గారితో మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ శరణప్ప కొబ్బల్, బీమన్న చిత్తపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,సవారీ నర్సిములు ముదిరాజ్ చించొలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జనార్ధన్ ముదిరాజ్ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చించొలి, జగన్నాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ రవీంద్ర నాటికర్, శ్రీ విజయ్ కుమార్ షాబాద్ ,శ్రీ. హెచ్ ములుగప్ప, వివిధ నియోజికవర్గల నుంచి దక్షిణ భారత కోలి సమాజ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** ఆంజనేయులు: వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మాతా,శిశు సంరక్షణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు ఆదివారం జిల్లా కలెక్టర్ వైద్యఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో బాలింతలతో మాట్లాడి ఆసుపత్రుల్లో ప్రసవాల తీరును తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వేలాది రూపాయల ఫీజులను ప్రసవాల కొరకు ఖర్చు చేయలేరని ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా సాధారణ ప్రసవాలు జరుగుతాయి కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు ఎక్కువ జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు పేషెంట్లకు వసతి సౌకర్యం సరిపోవటం లేదని గుర్తించి అదనపు వసతి ఏర్పాటు చేయాలని సూపరిండెంట్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ఆర్ఎంఓ కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** ఏ సమయంలో అయినా ఏలాంటి ప్రమాదం తలెత్తిన క్షణాలలో అక్కడకు చేరుకొనే విదంగా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా సిబ్బంది విపత్కర సమయాల్లో సహాయం కోసం పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 87126 57888 కి కానీ, డయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతాం. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని లిజిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పోలీస్ అధికారులు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు పోలీసు యంత్రాంగ%శీ% నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 87126 57888 కానీ, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని,అధికారుల సూచనలను పాటిస్తూ రక్షణ పొందాలని విజ్ఞప్తి చేశారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని, వైర్లనుగానీ చేతులతో తాకవద్దు జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలు పోలీసు వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. మంజీరా నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాగులు వంకలు మత్తడి దూకే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్దకు వెళ్లవద్దన్నారు. నిరంతర వర్షాల వల్ల వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది. కాబట్టి వాటి వద్దకు వెళ్ళరాదు. జలాశయాలు, చెరువులు,వాగులు,ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. పిల్లలు అసలే పోవద్దు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని, వైర్లనుగానీ చేతులతో తాకవద్దు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖాధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు. పిల్లలు, మహిళలు, వృద్ధులు తోడులేకుండా బయటకు వెళ్లరాదని సూచించారు.

# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు



**వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్:** మెదక్ జిల్లా వెల్దుర్తి, మాసాయిపేట మండలాల వ్యాప్తంగా ఆదివారం భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. మాసాయిపేట గ్రామంలోని శ్రీ సాయి బాబా మందిరంలో బాబాకు అభిషేకాలు, కుంకుమ అర్చన, హారతులు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో భజనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల తో పాటు అన్నద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎడపాయల దేవాలయం వద్ద గల ఘణపురం ఆనకట్టను సందర్శించి ఎస్పీ డి ఉదయ్ కుమార



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** ఆంజనేయులు ఆదివారం రోజు మెదక్ జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మెదక్ జిల్లా ఎడపాయల దేవాలయం వద్ద గల ఘణపురం ఆనకట్టను సందర్శించి వర్షాల వల్ల ఏర్పడే ప్రమాదాల గురించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు మెదక్ రూరల్ సిఐ శ్రీరాజశేఖర్ రెడ్డి పాపన్నపేట ఎస్సై నరేష్ ఏఎస్ఐ సంగమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్తమ గురువులను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారు.డి అంజయ్య మండల విద్యాధికారి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని శనివారం సాయంత్రం చందాపూర్ గ్రామంలో బదిలీపై వెల్లిన అశోక్ మరియు సుజాత ఉపాధ్యాయులను గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ గురువులను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించాలని ఆయన తెలిపారు గ్రామస్తులు యొక్క సహకారం తీసుకొని మంచి బోధన అందించి, ఉత్తమ పౌరు తయారు చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు.

ఈ పాఠశాలలో అశోకు ఉపాధ్యాయుడు 6 సంవత్సరాలు సుజాత ఉపాధ్యాయురాలు 12 సంవత్సరాలు పనిచేసే గ్రామస్తుల మనసును చూడగా వున్నారు. పాఠశాలకు కావలసిన భౌతిక వనరులు సమకూర్చి ఉత్తమ బోధన అందించారు అన్ని గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో సి.ఆర్పిలు నిరంజన్, మల్లేశం, గ్రామ కార్యదర్శి గ్రామ, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

# నిధులు ఉన్న నిర్మాణంలో నిర్లక్ష్యం....



**- 3కోట్లతో చేపడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్....**

**వాస్తవ తెలంగాణ, మెదక్ ప్రతినిధి న్యూస్** మున్సిపల్ కు ఆదాయం రావాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో పట్టణ ప్రగతి, 15వ ఆర్థిక సంఘం ఎల్ ఎస్ ఆర్ నిధులు రూ. మూడు కోట్లతో చేపడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పనులను నిర్వహిస్తున్నాడు. దీంతో నిర్మాణం చేపట్టి నెలలు గడుస్తున్న ఇప్పటికి పనులు పూర్తి కాలేదు. దీంతో మున్సిపల్ కు ప్రతి నెల వచ్చే అద్దె సుమారు నాలుగు నుంచి ఐదు లక్షలు నష్టపోతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

### 13మంది నుంచి రూ.16 లక్షలు వసూలు...

మెదక్ పట్టణంలో అత్యంత రద్దీ ప్రాంతమైన రాందాస్ చౌరస్తాలో వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించాలని మెదక్ పాలకవర్గం సభ్యులు 2009లో తీర్మానం చేశారు. అందుకు అనుగుణంగా సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులలో మొత్తం 22 దుకాణాలు నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. నిర్మాణంకు కావాల్సిన నిధుల సేకరణలో భాగంగా 2009లో 17 దుకాణాలకు గుడ్విల్ ప్రతిపాదికన టెండర్ నిర్వహించగా 13 మంది పాల్గొన్నారు. దుకాణాలకు నిర్వహించిన వేళలో 25% వాటా కింద లబ్ధిదారుల నుంచి 16 లక్షల 64 వేల 450 రూపాయలను వసూలు చేశారు. వారికి దుకాణాలకు నెంబర్ కేటాయించి పదిహేను ఏండ్లు అవుతున్న ఇంతవరకు నిర్మాణాలను పూర్తి చేయడం లేదు. వారికి అప్పగించలేదు.

### నిర్లక్ష్యానికి మారుపేరు ఆ కాంట్రాక్టర్...

లి ప్రస్తుతం రాందాస్ చౌరస్తాలో చేపట్టిన వాణిజ్య దుకాణాల భవన నిర్మాణమును హైదరాబాద్కు చెందిన ఒక ప్రైవేట్ సంస్థ నిర్మాణం పనులను 2022 ప్రారంభించింది. ఆ నిర్మాణ పనులను 12 నెలల్లో పూర్తి చేసి మున్సిపల్ కు అప్పగించాల్సి ఉన్న ఇంతవరకు సెల్లార్ స్థాయిలోనే పనులను నిలిపివేసింది. ఇదే కంపెనీ గతంలో పట్టణంలో రూ. 60 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులను దక్కించుకొని సకాలంలో చేయకపోగా కొన్ని పనులను అసంపూర్తిగానే ఉంచింది. చేసిన పనుల్లో సైతం నాణ్యత లోపించడంతో తరచూ లీకేజీ అవుతున్నాయి. వాటి మరమ్మత్తుల కోసం మున్సిపల్ ప్రతినెల లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. దుకాణ నిర్మాణ పనులు ఈ కంపెనీ చేపడుతుందని కౌన్సిల్ సమావేశంలో చర్చించగా మరల అతనికి ఎందుకు ఇచ్చారని కొందరూ కౌన్సిలర్లు అప్పట్లో అసహనం వ్యక్తం చేశారు. అయిన పట్టించుకోకుండా కమిషనర్ జానకిరామ్ సాగర్ పుర అధ్యక్షులు చంద్రపాల్ ఆ సంస్థకి అప్పగించారు. అయినా సకాలంలో ఈ భవనాన్ని కూడా పూర్తి చేయలేకపోయాడు. ఈ విషయంపై గత నెల 29వ తేదీన జరిగిన మున్సిపల్ సర్వసభ సమావేశంలో కౌన్సిలర్లు డి ఈ మహేశ్, కమిషనర్, పుర చంద్రపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పనులు వెంటనే పూర్తి చేయాలని, లేకపోతే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నప్పటికీ పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణం సైతం ఈ కంపెనీకి అప్పగించగా ప్రస్తుతం ఆ పనులు కూడా నిలిపివేశారు. నాణ్యత లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయని వ్యక్తికే మరలా పనులు అప్పగించడం పై పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### 15 ఏళ్లుగా నిర్లక్ష్యం పెరిగిన నిర్మాణ వ్యాయం.....

దుకాణ సముదాయం నిర్మిస్తామని 2009లో టెండర్ నుంచి లబ్ధిదారుల నుంచి డబ్బులు సైతం వసూలు చేసి ఇంతవరకు పనులను ప్రారంభించకపోవడంతో నిర్మాణ వ్యయం పెరిగింది. అప్పుడు జి ప్లస్ టు తో కలిపి మొత్తం 22 దుకాణాల నిర్మాణాలకు సుమారు కోటి రూపాయలు ఖర్చవుతుందనీ అంచనా వేశారు. డబ్బులు వసూలు చేసి నిర్మించక పోవడంతో లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించడంతో ఇప్పటి పాలకవర్గం నిర్మాణాన్ని ప్రారంభించింది. గతంలో ఉన్న ప్రణాళిక కాకుండా సెల్లార్ జి ప్లస్ టు లో మొత్తం 19 దుకాణాలతో పాటు ఒక ఆఫీస్ కు మూడు కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించారు. నిర్మాణం చేపడతామని డబ్బులు వసూలు చేసి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలు మాత్రం సంబందిత పాలకవర్గం సభ్యులు, అధికారులు చెప్పడం లేదు. దీంతో ఆ దుకాణాల ద్వారా వచ్చే ఆదాయం సుమారు ప్రతినెల 4 నుంచి 5 లక్షలు వరకు మున్సిపల్ కోల్పోవాల్సి వస్తుంది. దీనికి తోడు అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు నిర్మాణ వ్యయం సైతం రెండింతలు కంటే ఎక్కువ పెరిగింది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో బహిరంగ మార్కెట్లో ఒక్కొక్క దుకాణానికి నెలకు 20 నుంచి 40 వేల వరకు అద్దె వస్తుంది ఎంత ఆలస్యం చేస్తే అంత ఆదాయాన్ని మున్సిపల్ కోల్పోవాల్సి వస్తుంది. కావున ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేశారని ప్రజలు కోరుతున్నారు.

# ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** ఆషాడమాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని వివిధ రకాల ఫలలతో పలాంబరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు... ఆలయ అర్చకులు పార్థివ శర్మ అమ్మవారిని వివిధ రకాల ఫలాలతో విశేషాలంకరణ చేశారు... ఆలయ అర్చకులుతెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం, సహస్రనామార్చన కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఆలయం గర్భగుడి ముందు ఉన్న మంజీరా నది పాయలో తెల్లవారుజాము నుంచి భక్తులు నదీ స్నానమాచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు..

ఆషాడ మాసంలో ఐదు ఆదివారాలలో ఐదు ప్రత్యేకతలతో అమ్మవారిని విశేషా అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని అందులో భాగంగా మొదటి ఆదివారం శాకాంబరిగా, రెండు ఆదివారం లక్ష గాజులతో అమ్మవారి భక్తులకు దర్శనం ఇవ్వగా... మూడో ఆదివారం పలాంబరిగా అమ్మవారు భక్తులకుదర్శనమిస్తున్నారు... తెల్లవారుజాము నుంచి అమ్మవారి దర్శనం కోసం ఏడుపాయలలో భక్తుల రద్దీ నెలకొంది.. ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ చైర్మన్, బాల గౌడ్ ఈవో అన్ని ఏర్పాట్లు చేశారు..

# సదాశివపేట లో ఘనంగా గురు పౌర్ణమి

## సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొన్న- బీసీవై పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్ సతీమణి జ్యోతి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీలో ప్రతి పౌర్ణమిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది ఇట్టి కార్యక్రమానికి నిర్వహించే హనుమాన్ టెంపుల్ భక్త బృంద కమిటీ పిలుపుమేరకు ఆషాడ మాస గురు పౌర్ణమి పునస్కరించుకొని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సతీమణి కోవూరి జ్యోతి మరియు దీపక్ బజాజ్ సతీమణి అరుణ బజాజ్ దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును పూజారి శివ కోటి పంతులు మంత్రోచ్ఛారణతో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ గురు పౌర్ణమి సందర్భంగా వేద వ్యాసుడిని స్మరించుకుంటూ వేద కాలం నుండి వస్తున్న సంస్కృతిని నేటి తరానికి తెలియజేయడం కోసం గురువుల స్థానానికి విలువనిస్తూ వారి యొక్క ఆశీస్సులు పొందుతూ గురు పౌర్ణమి రోజున శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేస్తూ,

ఈ కలియుగంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్న వారు సుఖ సంతోషాలతో ఉంటారని పండితులు చెబుతున్నారు అందులో భాగంగా గురు పౌర్ణమి నాడు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటే గురుబలం తోడై ఉన్నత విజయాలకు నాంది పలుకుతుందని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ అనాది కాలం నుండి వస్తున్న మన భారతదేశ సంస్కృతిని గౌరవించి మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత విజయాలు సాధిస్తూ దేశ సంస్కృతిని కాపాడుతూ భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సంగారెడ్డి నియోజకవర్గము ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటి లింగేశ్వర మఠం లో అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు.






సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచర్య మహస్వామికి కోటిబిల్వ అర్చన.. గురు పౌర్ణమి పురస్కరించుకుని తంగేడుపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ శ్రీశ్రీ గురు గంగాధర ఆశ్రమం నందు శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివచర్య మహస్వామికి గురుపూజ లక్ష బిల్వార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ శ్రీ అప్ప గారు శివయోగి శివచారి మహాస్వామికి భక్తులు లక్ష బిల్వాలతో పాదపూజ అనంతరం బిల్వార్చన కార్యక్రమం ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి జపంతో నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వాదం తీర్థ ప్రసాదాల అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్.

## - అందరినీ చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కుకున్న యువనేత.



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. పటాన్ చెరు జీహెచ్ఎంసీ పరిధిలోని నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో ఆదివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు మాదిరి ప్రిథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కుకున్నారు. అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా స్థానికులు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాదిరి ప్రిథ్వీరాజ్ వచ్చిన భక్తులకు అన్నం వడ్డించారు. స్థానికులను పేరు పేరునా పలకరిస్తూ అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.లి

# ఆవాలతో గురుదేవుని అద్భుత చిత్రం రూపోందించి



గజ్వేల్, వాస్తవ తెలంగాణ న్యూస్: గురుపౌర్ణమి పురస్కరించుకొని గురుదేవుని చిత్రాన్ని ఆవాల గింజలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన గురుదేవులకు అంకితమిచ్చి తన గురుభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్థకత నిచ్చే వారే గురువన్నారు. అజ్ఞానమనే చీకటివల్ల మూసుకుపోయిన కళ్ళను జ్ఞానమనే వెలుగులోకి ప్రకశింపజేసే అతనే గురువన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థను బీటుకూరి రాఘువాచార్యులు కి ఆశీషులతో ప్రారంభించానన్నారు. నేడు రామకోటి సంస్థ ద్వారా లక్షల మంది భక్తులు ప్రతిరోజూ రామ నామాన్ని లిఖిస్తున్నారంటే దానికి మూల కారణం గురువే అన్నారు.

# బీరంగూడ సాయిబాబా దేవాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని బీరంగూడ సాయిబాబా దేవాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా బోనాల వేడుకలు



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బోనాల వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు తలపై బోనాలను ధరించి పట్టణంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు విష వేషాదారులతో ప్రదర్శనలు చేశారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# బొల్లారం మున్సిపాలిటీ లో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని శంకరా సాయి సన్నిధి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ బాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక హెూమాలు అభిషేకాల కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు గురు పౌర్ణమి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున తరలడివచ్చి సాయిబాబాన దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయం కిక్కిరిసిపోయింది.

# సాయిబాబా దేవాలయం లో బిజెపి నాయకుల పూజలు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గురు పౌర్ణమి పురస్కరించుకొని రామచంద్రాపురం పట్టణంలోని సాయి నగర్ లో ఉన్న సాయిబాబా దేవాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంజిరెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెంటారెడ్డి, దేవేందరత్ రెడ్డి, రాంబాబ తదితరులు పాల్గొన్నారు.

# మూడు కార్లు ఢీకొని పదిమందికి గాయాలు

కౌడిపల్లి,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండల కేంద్రంలో మూడు కార్ల ఢీకొన్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు 10 మంది గాయపడ్డారు. కౌడిపల్లి సమీపంలోని పెద్దమోరి వద్ద సాయంత్రం మూడు కార్లు ఒకదాని వెనుక ఒకటి ఢీకొన్నాయి.



ప్రమాదంలో గాయపడిని వారిని 108 సిబ్బంది సహకారంతో ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రామకోటి రామరాజు నిరంతర రామసేవ అమోఘం

గజ్వేల్, వాస్తవ తెలంగాణ న్యూస్: శ్రీరామ నామాన్ని తను లిఖిస్తూ నేడు లక్షల మంది భక్తులచే లిఖింపజేయడం వల్ల రామకోటి రామరాజు కృషి పట్టుదలకు గాను నేడు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం రావడం చాలా ఆనందంగా ఉందని సిద్దిపేట జిల్లా యోగా గురువు నాగేష్ జీ గారు అన్నారు. శనివారం నాడు గజ్వేల్ లో రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా యోగా గురువు నాగేష్ జీ గారు మాట్లాడుతూ భక్తులకోసం శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థను స్థాపించి రామకోటి పుస్తకాలను అందిస్తూ గత 25సంవత్సరాల నుండి భక్తి పరమైన ధార్మిక కార్యక్రమాలు, మరియు సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రామకోటి రామరాజు గారు అందించిన నామలేఖన పుస్తకాలలో మా నాన్న బొందుగుల గురుపాదం గారు కోటి రామనామాలు లిఖించారన్నారు. నాక్కూడా రామనామాలు లిఖించే భాగ్యం ఆ స్వామి వల్లే కలిగిందన్నారు. లక్షల మందిని భక్తి మార్గంలో నడపడం అందకి సాధ్యం కాదన్నారు. రామకోటి రామరాజు కృషి, పట్టుదలతోనే నేడు సాధ్యం అయ్యిందన్నారు.



# కార్పొరేటర్ ను కలిసిన యువజన సంఘం నాయకులు

పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్ చెరు కార్పొరేటర్ కుమార్ యాదవ్ ను గోకుల్ యువజన సంఘం ప్రతినిధులు ఆదివారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈనెల 30వ తేదీన జరిగే పోచమ్మ బోనాలు ఫలహారం బట్టి కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# కర్ణాటకలో మత్స్యకారులకు వరం 'మత్స్య దర్శిని' నీలం మధు హర్షం

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: మత్స్య దర్శిని పథకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు ఖాయమని నీలం మధు ముదిరాజ్ అన్నారు. బెంగళూర్ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్సీ జగదేవ్ గుట్టేదార, ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మాల బి.నారాయణరావు, కేపీసీసీ జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి తో కలిసి కర్ణాటక ఫిషరీష్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ రిటైల్, ఫిష్ సీడ్ సేల్, రెస్టారెంట్ లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కర్ణాటకలో మత్స్యకారులకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కర్ణాటక ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పథకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మత్స్యదర్శిని పథకంతో నేరుగా మత్స్యకారులు చేపలను రిటైల్ చేపల ఔట్ లెట్లు నిర్వహిస్తున్న ఫిషరీస్ కార్పొరేషన్ కు అమ్మబడుతున్నాయని, తద్వారా చిన్న తరహా మత్స్యకారులకు ఉపాధి కలిగిందన్నారు.




ఆర్థికంగాఈ పథకం మత్స్యకారులు నిలదొక్కుకోవడానికిజి ఉపయోగపడుతుందని వివరించారు. నీలి విప్లవానికి చేయూతనందించి మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న కర్ణాటక ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకారులంతా ప్రభుత్వానికి అండగా ఉంటూ నిండు మనసుతో మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డి.శివ శరణప్ప కొబ్బల్, బీమానా సాల్లి చిత్తపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సవారీ నర్సిములు ముదిరాజ్, చించొలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జగన్నాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీంద్ర నాటికర్, విజయ్ కుమాం షాబాద్, హెచ్ ములుగప్ప కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి 3 లక్షల భారీ విరాళం అందజేత



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండల కేంద్రంలోని తాంబేలు గుట్టపై నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి హైదరాబాద్ నగరానికి చెందిన రాకేష్ గోయల్ దినేష్ గోయల్ భక్తులు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు 3 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. విరాళాన్ని అందించిన భక్తులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ నిర్మాణంలో పాలు పంచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



తూప్రాన్,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ లో గురు పౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని నగర సంకీర్తన, కాకడ హారతి, మహాభిషేకం, మహాగణపతి పూజ, గురు దత్తాత్రేయ పాదుక ధూప్ హారతి, పల్లకి సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం

## చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీ చర్మంపై దట్టమైన బ్రౌన్ స్పాట్స్ ఉన్నాయా? ఈ బ్రౌన్ స్పాట్స్ మీ చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తున్నాయా? వీటిని తొలగించుకునేందుకు మీరు రకరకాల క్రీములతో పాటు ప్యాచెస్ ని ప్రయత్నించి విఫలమయ్యారా? ఈ బ్రౌన్ స్పాట్స్ నుంచి ఉపశమనం కోసం ఇంకా ప్రయత్నాలు సాగిస్తున్నారా?వీటన్నిటికీ మీరు అవునని సమాధానం చెబితే ఈ ఆర్టికల్ ప్రత్యేకించి మీ కోసమే? ఈ రోజు బోల్డ్ స్కై లో మొండి బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకై సులభమైన చిట్కాలను పొందుబరచాము. చర్మంపైనుండే బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకై చిట్కాలుఈ రెమెడీస్ గురించి మీకు వివరించే ముందు ఏయే కారకాల వలన చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ఏర్పడతాయో తెలుసుకుందాం. కొన్ని అంతర్గత కారకాలు కాగా మరికొన్ని బాహ్య కారకాలు. విపరీతమైన ఎండలో బయటికి వెళ్లడం, విటమిన్ లోపాలు, ఒత్తిడి వంటివి కొన్ని సాధారణ కారణాలు. ఈ బ్రౌన్ స్పాట్స్ అనేవి హానీకరమైనవి కాకపోయినా ఇవి చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే, బ్రౌన్ స్పాట్స్ కలిగి ఉండటం వలన అమ్మాయిలు కాస్త ఇబ్బందికి గురవుతారు. ఈ బ్రౌన్ స్పాట్స్ ని తొలగించాలని అనుకుంటే మీరు ఖచ్చితంగా సాంప్రదాయ సౌందర్య చిట్కాలపై ఆధారపడవలసిందే. ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాలు నేటి కెమికల్ బ్యూటీ ప్రోడక్ట్స్ కన్నా అద్భుతమైన ఫలితాలను అందిస్తాయని మీరు గుర్తించాలి. ఇక్కడ, బ్రౌన్ స్పాట్స్ నుంచి మీకు ఉపశమనం కలిగించే అద్భుతమైన చిట్కాలను పొందుబరిచాము. చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్ 1. ఆపిల్ సిడర్ వినేగార్కాస్తంత ఆపిల్ సిడర్ వినేగార్ ని డిస్టిల్డ్ వాటర్ తో కలపండి. ఈ మిశ్రమంలో కాటన్ బాల్ ని ముంచి దాంతో చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంపై కనీసం పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఉండనిచ్చి ఆ తరువాత చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి. ఈ హోమ్ ట్రీట్మెంట్ ను కనీసం వారానికి మూడు నుంచి నాలుగు సార్లు పాటిస్తే చర్మంపైనున్న మొండి మచ్చల నుంచి విముక్తి లభిస్తుంది. . మజ్జిగతాజాగా తయారుచేసిన మజ్జిగలో కాటన్ ప్యాడ్ ని ముంచండి. ఆ తరువాత, మీ చర్మాన్ని గోరువెచ్చటి నీటితో శుభ్రపరచండి. ఈ రెమెడీని వారానికి రెండు మూడు సార్లు పాటించినట్లయితే ఆశించిన ఫలితం మీ సొంతమవుతుంది. 3. క్యాస్టర్ ఆయిల్కాస్తంత క్యాస్టర్ ఆయిల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి. ఈ ఆయిల్ ని పదిహేను నిమిషాల రకు మీ చర్మముపై ఉండనివ్వండి. ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి. వారానికి మూడు సార్లు ఈ రెమెడీని పాటించినట్లయితే చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ మటుమాయం అవుతాయి. 4. టమాటోతాజా టమాటో గుజ్జుని తీసుకుని ప్రభావిత ప్రదేశంపై సున్నితంగా రుద్దండి. ఈ టమాటో గుజ్జుని మీ చర్మంపై కనీసం 20 నుంచి 25 నిమిషాల వరకు ఉండనివ్వండి. ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి. ఈ ప్రాసెస్ ని రోజూ పాటించడం వలన చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ తొలగిపోతాయి. 5. నిమ్మరసంరెండు టీస్పూన్ల తాజా




నిమ్మరసాన్ని తీసుకుని చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి. పది నుంచి పదిహేను నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి. వారంలో నాలుగైదు సార్లు ఇలా చేస్తే అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు. 6. శాండల్ వుడ్ పౌడర్ఒక టీస్పూన్ శాండల్ వుడ్ పౌడర్ ని ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ తో కలిపండి. ఈ మిశ్రమాన్ని బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి. పదిహేను నిమిషాల వరకు మీ చర్మంపై నున్న ఈ మిశ్రమాన్ని కదపవద్దు. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి. ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాని వారానికి రెండు మూడుసార్లు పాటిస్తే మెరుగైన ఫలితాలను గమనించవచ్చు. చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్ 7. పెరుగుతాజా పెరుగుని చర్మంపైన సమస్యాత్మక ప్రదేశంపై రుద్దండి. పది నుంచి పదిహేను నిమిషాలవరకు అలాగే ఉంచండి. ఆ తరువాత, చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రం చేసి తేలికపాటి మాయిశ్చరైజర్ ను అప్లై చేయండి. 8. అలో వెరాతాజా అలో వెరా జెల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి. ఈ సహజ సిద్ధమైన పదార్థాన్ని ప్రభావిత ప్రదేశంపై పదిహేను నిమిషాల పాటు ఉండనివ్వండి. ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి. ఈ రెమెడీని రోజులో అనేకసార్లు పాటిస్తే వేగవంతంగా ఆశించిన ఫలితాలను గమనించవచ్చు.

## కడుపులో పురుగులు ; లక్షణాలు మరియు పసిపిల్లలకి దీని చికిత్స



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): పిల్లలు తల్లిదండ్రులకు వరాల వంటివారు. పిల్లలు ఆనందంగా ఉన్నప్పుడు, తల్లిదండ్రులు చాలా సంతోషపడిపోయి, వారి పిల్లలను సహజంగానే నవ్వే పాపలుగా వర్ణిస్తూ పోతారు. కానీ, పిల్లలు చిరాకుగా లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు 'ఏం జరిగిందో' అని తల్లడిల్లుతారు. చిన్నపిల్లలకు నొప్పి లేదా అసౌకర్యంగా ఉన్నప్పుడు వెంటనే ఏడుస్తూ నవ్వటమే మానేస్తారు. నొప్పి, అసౌకర్యం రెండూ పెద్ద సమస్యలే తెస్తాయి. కొన్ని కేసుల్లో, ప్రేగుల్లో పురుగులు కూడా పసిపిల్లల్లో అసౌకర్యానికి కారణమవుతాయి. కడుపులో పురుగులు పసిపిల్లల్లో ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. మట్టిలో ఆడుకునే పిల్లలు నులిపురుగులు, కొంకిపురుగులు,ఎలికపాములు,టేప్ వార్మ్ మరియు కొరడాపురుగుల బారిన తరచుగా పడి ఇన్ఫెక్షన్ కి గురవుతారు. ఇసుకలో చెప్పులు లేకుండా నడవడం, ఇన్ఫెక్షన్ ఉన్న నీరుకి దగ్గర్లో ఉండటం, ఇన్ఫెక్షన్ ఉన్న ఆహారం తినడం, పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయి. సరిగ్గా ఉడకని ఆహారం లేదా శుభ్రంగా వండని ఆహారం తినటం వలన కూడా ఇన్ఫెక్షన్ రావచ్చు. పిల్లల చుట్టూ పరిశుభ్ర వాతావరణం ఉంచకపోతే ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి. ఈ కింద మీకు కడుపులో పురుగులు ఉండటం వల్ల మీ బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం ఎలా పడుతుందో వివరించాం. పూర్తిగా చదవండి, దీనికి చికిత్స కూడా వివరించబడింది. పొట్ట నొప్పికొంచెం బరువు తగ్గటంచిరాకుఆకలి లేకపోవటంపిల్లల్లో నులిపురుగుల తీవ్ర లక్షణాలుకొంకిపురుగుల వలన రక్తహీనతమలద్వారం చుట్టూ దురదదురద వలన నిద్రలేమిరక్తహీనతదద్దుర్ల వలన ర్యాషెస్ఆగని దగ్గువాంతులు మరియు విరేచనాలు (వెంటనే వైద్య సాయం తప్పనిసరి)పసిపిల్లల కడుపులో పురుగుల ప్రభావంకడుపులో పురుగులు పరాన్నజీవులు. ఈ పరాన్నజీవులు విటమిన్లు మరియు ఇతర పోషకాలను మీ బిడ్డ శరీరంలోంచి లాగేస్తాయి. ఇది పోషకలోపాన్ని కలిగిస్తుంది. పోషకలోపం ఉన్న పిల్లలు మామూలు పిల్లలకన్నా తక్కువ ఆరోగ్యంగా ఉంటారు. కడుపులో పురుగులు ఉన్న పిల్లలకి రోగనిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది. రోగనిరోధక శక్తి తగ్గటం,పోషకలోపం, రక్తహీనత అన్నీ కలిపి మీ బిడ్డ ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపిస్తాయి. పిల్లల్లో కడుపులోని పురుగులకి చికిత్సకొన్ని పరీక్షలు చేసిన తర్వాతే చికిత్స మొదలుపెట్టవచ్చు. ఈ సాధారణ పరీక్షలు గోళ్ల కింద పురుగులు లేదా మురికి కోసం పరీక్ష, అతుక్కునే టేపు పరీక్ష వంటివి చేస్తారు. కొన్ని కేసులలో కాటన్ దూదితో లేదా అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా చేస్తారు. 1 నుంచి 3 ఏళ్ళ వయస్సు మధ్య పిల్లల్లో కడుపులో పురుగులకి సులభంగా చికిత్స చేయవచ్చు. పిల్లల వైద్యుడు ఏ రకపు పురుగులున్నాయో కనుగొనగానే దానికి సంబంధించిన మందులను, చికిత్సను సూచిస్తారు. ఈ చికిత్స సాధారణంగా మందులు లేదా ద్రావణాలు తీసుకోవటం వంటివే అయివుంటాయి. వైద్యుడు చికిత్స సూచించే వరకూ ఆగటం మంచిది ఎందుకంటే పురుగు రకాన్ని బట్టి మందు మారుతూ వుంటుంది. చికిత్స జరుగుతున్నప్పుడు, తర్వాత కూడా కొన్ని సంరక్షణ చర్యలు తీసుకోవటం మంచిది. మీ బిడ్డ డైపర్ ను రోజుకు రెండు మూడు సార్లు మార్చడం ముఖ్యం. టాయిలెట్ సీటు శుభ్రంగా ఉంచడం, మీ బిడ్డ గోళ్ళు కత్తిరించడం, వారిని శుభ్రంగా ఉంచడం కూడా ముఖ్యమైన పనులలో కొన్ని.

## బెస్ట్ ఫీడింగ్ కి గుడ్ బై చెప్పగానే తల్లుల్లో కలిగే మార్పులు



పిల్లలకు పాలివ్వటమనేది సృష్టిలోనే తల్లిని పరవశింపచేసే అత్యుత్తమ దశ. ఎంతో మంది తల్లులు ఈ విషయంలో తమ ఆనందాన్ని చాటుకుంటూ ఉంటారు. పిల్లలకు పాలివ్వటంలో తాము పొందే ఆనందం అనిర్వచనీయమని చెబుతూ ఉంటారు. తల్లి గర్భంలోనే శిశువు ఊపిరి పోసుకున్నా శిశువుకి పాలివ్వటం చేతనే మాతృత్వపు ఆనందాన్ని రుచి చూశామని చాలా మంది తల్లులు అభిప్రాయపడుతున్నారు. అయితే, పిల్లలకు పాలివ్వటమనే ప్రక్రియకు అలవాటు పడటానికి తల్లి ఎన్నో విధాలా ప్రయత్నిస్తుంది. పళ్ళు అప్పుడప్పుడే రావటం మొదలైన శిశువులు తల్లిపాలను త్రాగే క్రమంలో తల్లిని కొరికేస్తూ ఉన్నా ఆ నొప్పిని తట్టుకుంటూ శిశువుకి పాలివ్వటంలో ఆనందాన్ని వెతుక్కుంటుంది మహిళ. ఈ విధంగా, తల్లుల్లో పిల్లలకు పాలిచ్చే దశలో శారీరక అలాగే మానసిక అంశాలు చోటుచేసుకుంటాయి. అలాగే, ఒక దశ రాగానే, పిల్లలకు తల్లిపాలను త్రాగే అలవాటును మాన్పించాలి.

ఈ దశలో తల్లి మరిన్ని ఇబ్బందులకు గురవుతుంది. ఈ దశలో ఎన్నో రకాల భావోద్వేగాలకు లోనవుతుంది. ఈ రోజు, అటువంటి దశలో పాలిచ్చే తల్లి ఎటువంటి శారీరక అలాగే మానసిక మార్పులకు గురవుతుందో తెలుసుకుందాం. బ్రెస్ట్స్ సెన్సిటివ్ గా మారతాయిబ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే తల్లుల బ్రెస్ట్స్ అనేవి అత్యంత సున్నితంగా మారతాయి. పాలు త్రాగుతూ పిల్లలు బ్రెస్ట్స్ ని కొరుకుతూ ఉంటారు. ఆ నొప్పిని అధిగమిస్తూనే పాలను అందించాలనే తాపత్రయంతో తల్లి ఇవన్నీ తట్టుకుంటుంది. దాంతో, రానురానూ బ్రెస్ట్ ఫీడింగ్ తల్లుల బ్రెస్ట్స్ అనేవి సున్నితంగా మారతాయి.

సున్నితం అనే మాట కూడా ఇక్కడ తక్కువే. బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపగానే ఈ ఇబ్బందులన్నీ తొలగిపోతాయని మీరు భావించవచ్చు. అయితే, అది మీ అపోహ మాత్రమే. బ్రెస్ట్ లోని సెన్సిటివ్ నెస్ తగ్గడానికి మరికొంత సమయం అదనంగా పడుతుంది. మాస్టిటిస్ పై పోరాటంఎంతో మంది బ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే తల్లులు బ్రెస్ట్ ఫీడింగ్ ని ప్రారంభించిన దశలో మాస్టిటిస్ తో పోరాడాల్సి వస్తుంది. బ్రెస్ట్ లో రక్తముతో కిక్కిరిసిన కణజాలములు అలాగే పాలు నిల్వఉండటం వలన మాస్టిటిస్ సంభవిస్తుందని అంటారు. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేసిన తరువాత కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి.

దాంతో, బ్రెస్ట్స్ అనేవి నొప్పిగా ఉంటాయి. అప్పుడప్పుడూ, వణుకుతో కూడిన జ్వరాన్ని కూడా మీరు గమనించవచ్చు. ఆకస్మిక హార్మోన్ల మార్పులుశిశువుకి బ్రెస్ట్ ఫీడింగ్ ని అందిస్తున్న సమయంలో చాలా మంది తల్లుల్లో ఓవులేషన్ ప్రక్రియ జరగదు. బ్రెస్ట్ ఫీడింగ్ ఆపేయగానే, శరీరం తిరిగి ఓవులేషన్ కి సిద్ధం అవుతుంది. అందుచేత, శరీరంలో ఆకస్మిక హార్మోనల్ మార్పులు సంభవిస్తాయి. అందువలన, బ్రెస్ట్స్ అనేవి నొప్పిగా అలాగే సున్నితంగా ఉంటాయి. అలాగే, భావోద్వేగ మార్పులు కూడా శరీరంలో కలిగే హార్మోనల్ మార్పుల వలన సంభవించినవే. బ్రెస్ట్ ఫీడింగ్ కి గుడ్ బై చెప్పగానే తల్లుల్లో కలిగే మార్పులు బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేసినా శిశువు సాంత్వన కోసం మీ వద్దకు రావచ్చుబ్రెస్ట్ ఫీడింగ్ స్టేజ్ ని పూర్తి చేసినప్పటికీ శిశువు మీ వద్దకు సౌకర్యం కోసం వస్తూ ఉంటుంది. పుట్టినప్పటి నుంచి వారి మొదటి ఆహారం మీ నుంచే లభించింది కాబట్టి శిశువు తరచూ మీ బ్రెస్ట్స్ వద్దకు వచ్చి సాంత్వన చెందటానికి ప్రయత్నిస్తుంది. కొన్నిసార్లు మీకిది ఇబ్బందిగా ఉండవచ్చు. అప్పుడు వారి దృష్టిని సున్నితంగా మరల్చాలి. అలా, వారి దృష్టిని పూర్తిగా మరల్చవచ్చు. బ్రెస్ట్స్ సాగిపోతాయిగర్భం దాల్చినదగ్గర నుంచి బ్రెస్ట్ ఫీడింగ్ దశ వరకూ జరిగే మార్పుల వలన మీ బ్రెస్ట్స్ అనేవి సాగిపోతాయి. బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నప్పుడు బ్రెస్ట్ కి చెందిన లిగమెంట్లతో పాటు కనెక్టింగ్ టిష్యూలు సాగిపోతాయి.

ఇవి, తిరిగి ఇదివరకటి సాధారణ స్థితికి చేరుకోవడం జరగదు. బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నప్పుడు పాలతో మీ బ్రెస్ట్స్ నిండి ఉండడం వలన ఈ మార్పులు మీకు కనపడవు. బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేయగానే, ఈ మార్పులు మీకు కనిపిస్తాయి. మీ బ్రెస్ట్స్ సాగిపోయాయన్న విషయం మీకర్థం అవుతుంది. పాలు ఇంకడానికి సమయం పడుతుందిబ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపగానే పాలు తయారవడం ఆగిపోతుందని మీరనుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియ కాస్త సమయం తీసుకుంటుంది. బ్రెస్ట్ లోని పాలు ఎండిపోవడానికి కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పట్టవచ్చు.

బ్రెస్ట్స్ లీక్ అవుతాయాలివ్వడం ఆపేయగానే కొంతకాలం వరకు మీ బ్రెస్ట్స్ నుంచి పాలు ఆకస్మాత్తుగా లీక్ అవుతూ ఉంటాయి. ఇందువలన, మీరు కొంచెం అసౌకర్యానికి గురికావచ్చు. దీని దృష్టిలో పెట్టుకుని మీరు జాగ్రత్తగా ఉండవచ్చు. బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నంత కాలం తల్లులు బ్రెస్ట్ ఫీడింగ్ తో కలిగిన సమస్యల నుంచి విముక్తి కోసం ఎప్పుడెప్పుడు బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపాలా అనే ఆలోచనతో ఉంటారు. ఐతే, ఒక్కసారి బ్రెస్ట్ ఫీడింగ్ ను ఆపేసిన తరువాత బ్రెస్ట్ ఫీడింగ్ లోని అసలు ఆనందం అర్థమవుతుంది. తమ శిశువుతో తమకున్న ప్రత్యేకమైన బాండ్ గుర్తొచ్చి బ్రెస్ట్ ఫీడింగ్ ని మిస్ అవుతారు. విశ్రాంతి లభిస్తుందిబ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేశారంటే మీరు తెల్లార్లూ ఎప్పుడుపడితే అప్పుడు శిశువుకి బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వడానికి నిద్రలేచే అవసరం ఉండదు. అందువలన, మీకు కావలసినంత విశ్రాంతి లభిస్తుంది. ఇదివరకటి కంటే ఎంతో ఉత్సాహంగా శక్తివంతంగా ఉంటారు. సరైన నిద్ర లభించడం చేత ఉదయాన్నే త్వరగా మేల్కొంటారు. బరువులో మార్పులుబ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నంత కాలం ఆకలి ఎక్కువగా వేస్తుంది. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ కు ధన్యవాదాలు తెలుపుకోవాలి. బ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే సమయంలో అధిక కేలరీలు తీసుకున్నా కూడా మీరు అధిక బరువు పెరగరు. కొంత మంది మహిళలైతే బ్రెస్ట్ ఫీడింగ్ సమయంలో బరువు తగ్గామని కూడా చెప్తూ ఉంటారు. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తవగానే మీ బరువులో మార్పు మొదలవుతుంది.

బ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తయిన తరువాత కూడా అదే విధమైన ఆహారపుటలవాట్లు కొనసాగితే అధిక బరువు సమస్యకు గురయ్యే ప్రమాదం ఎక్కువ. భావోద్వేగాల సమ్మేళనంబ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తవగానే, మీరు భావోద్వేగాల సమ్మేళనంగా మారతారు. తరచూ, ఒకదానితో ఒకదానికి సంబంధంలేని భావోద్వేగాలకు గురవుతారు. హార్మోన్ల పెరుగుదల వలన ఈ మార్పు సంభవిస్తుంది. కొత్తగా లభించిన స్వతంత్రం వలన మీరు అధిక ఉత్సాహానికి గురికావచ్చు. అయితే, కొందరిలో డిప్రెషన్ కూడా కనిపించవచ్చు. వీటిని దృష్టిలో పెట్టుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## మోకాలి నొప్పులనుండి తక్షణ ఉపశమనం కోసం ఈ హోంరెమెడీస్ ను ప్రయత్నించండి



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మోకాలి నొప్పి అనేది సాధారణ సమస్యగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ జీవితంలోని శారీరక ఒత్తిడి వలన లేదా స్పోర్ట్స్ఆడటం ద్వారా మోకాలి నొప్పి ఏర్పడవచ్చు. ఇంతకు ముందు, ఆర్థ్రైటిస్ వలన మోకాలి నొప్పి అనేది కేవలం వృద్ధులలో మాత్రమే కనిపించేది. ఈ సమస్య కీళ్ళ ద్రవాలు ఎండిపోవటంచేత తలెత్తుతుంది. కానీ, ఈ రోజుల్లోని వృత్తి రీత్యా ఎక్కువసేపు కూర్చుని పనిచేయటం అలాగే కొన్ని అనారోగ్యకరమైన లైఫ్ స్టైల్ హేబిట్స్ వలన వయసుతో సంబంధం లేకుండా చాలా మంది మోకాలి నొప్పి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. యువతలో కూడా ఈ సమస్య సర్వసాధారణమైపోయింది. మోకాలి కీళ్లు అనేవి మొత్తం శరీర బరువును బాలన్స్ చేయడానికి సహాయపడతాయి. శరీరంలో వీటిపాత్ర కీలకమైనది. మోకాలి నొప్పి వలన సాధారణ రోజువారి పనులను నిర్వహించడం కూడా ఎంతో కష్టతరంగా మారుతుంది. సరైన సమయంలో ఈ సమస్యను నిర్మూలించకపోతే ఈ సమస్య దీర్ఘకాల ఇబ్బందిగా మారుతుంది. చైనీయుల సాంప్రదాయ వైద్య పద్ధతిలో మోకాలి వద్ద కీళ్ల నొప్పులను నయం చేయడానికి కేరట్స్ ని విరివిగా ఉపయోగిస్తారు. పోషకాలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్ కేరట్ లో పుష్కలంగా లభిస్తుంది. తద్వారా, మోకాలి కీళ్ల నొప్పులు పూర్తిగా నయం అవుతాయి. రెండు కేరట్స్ ని తురుముకుని అందులో కొంత నిమ్మరసాన్ని కలిపి తీసుకుంటే మోకాలి నొప్పుల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కేరట్ జ్యూస్ ని తాగినా చక్కటి ఫలితం లభిస్తుంది. లిగ్మెంట్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కేరట్ చక్కటి ఔషధంగా పనిచేస్తోంది. శరీరం పనితీరు సవ్యంగా ఉండేందుకు నీళ్లను సమృద్ధిగా తీసుకోవాలి. గాలి పీల్చుకోవడం ఎంత ముఖ్యమైనదో నీరు కూడా శరీరానికి అంత అవసరం. గ్లాసుడు నీళ్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. మోకాలి చుట్టూ ఉన్న కార్టిలేజ్ ను లూబ్రికేట్ చేసి మృదువుగా చేయడానికి సరైన మోతాదులో నీళ్లను తీసుకోవాలి. రక్తప్రసరణ సజావుగా సాగేందుకు అలాగే మోకాలి వరకు పోషకాలు అందేందుకు నీరు ఉపయోగపడుతుంది. యాంటీ ఇంఫ్లేమేటరీ పదార్థాలు ఉల్లిపాయలతో సమృద్ధిగా కలవు. ఇవి మోకాలి నొప్పులను తగ్గించేందుకు తోడ్పడతాయి. అలాగే, శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పనితీరుని మెరుగుపరచడానికి దోహదపడతాయి. ఉల్లిపాయలలోనున్న సల్ఫర్ కంటెంట్ అనేది మోకాలి కీళ్ల వద్ద నున్న నొప్పులను తగ్గించేందుకు సహకరిస్తాయి. శరీరంలోని ఒత్తిడిని తగ్గించి ఏ భాగంలోనైనా నొప్పులను తగ్గించేందుకు మసాజ్ ఉపయోగపడుతుంది. వివిధ రకాల ఔషధ నూనెలతో బామ్మా, అమ్మమ్మలు మోకాలికి మసాజ్ చేసుకోవడం మనం గమనించిన విషయమే. మసాజ్ చేయడం ద్వారా రక్తప్రసరణ సజావుగా సాగుతుంది. అలాగే, కీళ్ల వద్ద లూబ్రికేషన్ తగిన మోతాదులో ఉంటుంది. వీటివల్ల మోకాలి నొప్పి తగ్గుముఖం పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ప్రజలు యోగా ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నారు. శరీరానికి అలాగే మనసుకు ఆరోగ్యాన్ని ప్రసాదించేది యోగా. మోకాలికి అనువుగా ఉండే ఆసనాల ద్వారా మోకాలి నొప్పుల సమస్యను నివారించుకోవచ్చు. అయితే, మోకాలిపై అధిక ఒత్తిడిని కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోండి. తద్వారా, మోకాలి నొప్పి నుంచి ఉపశమనం పొందండి. కొబ్బరి నూనెలో లభించే ఔషధ గుణాలు వివిధరకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడతాయి. ఒక కప్పుడు కొబ్బరినూనెను తీసుకుని కాస్త వెచ్చగా చేసి ఈ వెచ్చటి నూనెతో మోకాలిపై మసాజ్ చేయండి. ఇలా చేస్తే, కీళ్ల వద్దకు రక్తప్రసరణ సజావుగా సాగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. మోకాలి నొప్పుల నుంచి ఉపశమనం కోసం ఈ రెమెడీని ప్రయత్నించండి. గుప్పెడు బతువా ఆకులను తీసుకుని వాటిని నూరి వాటినుంచి కాస్తంత రసాన్ని తీసుకోండి. ఈ రసాన్ని రోజూ పరగడుపునే తీసుకోవడం వలన మోకాలి నొప్పుల బాధ తగ్గుతుంది. భారతీయ మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన పదార్థం పసుపు. ఇందులో అనేక క్రిమిసంహారక లక్షణాలు కలవు. వివిధ రకాల ఆరోగ్యసమస్యలను నివారించడానికి పసుపు అమితంగా ఉపయోగపడుతుంది. పసుపుని ప్రభావిత ప్రదేశంపై అప్లై చేయడం ద్వారా లేదా పసుపుని ఆహారంలో తీసుకోవడం ద్వారా అద్భుత ఫలితాలు పొందవచ్చు. కొన్ని టేబుల్ స్పూన్ల పసుపును ఒక గ్లాసుడు పాలలో కలిపి ప్రతి రోజూ తీసుకుంటే ఆశించిన ఫలితాలను పొందవచ్చు. పసుపులో నున్నటువంటి అద్భుతమైన ఔషధ గుణాలు మెంతులలో కూడా కలవు. కొన్ని టేబుల్ స్పూన్ల మెంతిగింజలను వేచుకుని వాటిని పొడిగా చేసుకోవాలి. ఆ తరువాత కొన్ని నీళ్లను వేయించిన మెంతిగింజల పొడితో కలిపి పేస్ట్ లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంపై అప్లై చేస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది.

## బిజినెస్

### కార్పొరేట్లకు బ్యాంక్ లైసెన్సులు ఇవ్వం



బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు కార్పొరేట్ సంస్థలను అనుమతించే ఆలోచనేదీ ప్రస్తుతానికి లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. బ్యాంకులు ఇతర వ్యాపారాల కంటే భిన్నమైనవని, వీటి ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థలను అనుమతిస్తే.. వాటి ఆసక్తి, లావాదేవీల మధ్య వైరుధ్యాలు ఏర్పడతాయని, ఇది బ్యాంకింగ్ వ్యవస్థకు మంచిది కాదని శుక్రవారం ఒక సమావేశంలో దాస్ పేర్కొన్నారు. 'భారత్‌కు కావాల్సింది బ్యాంకుల సంఖ్య పెరగడం కాదు. మంచి ఆరోగ్యకర, సుపరిపాలన ఉన్న బ్యాంకులు కావాలి. సాంకేతికత ద్వారా దేశ వ్యాప్తంగా పొదుపు మొత్తాలను సమీకరించడం, రుణాల అవసరాలను ఇప్పుడున్న బ్యాంకులు తీర్చగలవు' అని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధిని సాధించేందుకు అవసరమైన వనరులున్నాయని, మరిన్ని బ్యాంకుల అవసరం అంతగా లేదని పేర్కొన్నారు. ప్రైవేటు రుణాలు వేగంగా పెరుగుతున్నాయని, వీటిని ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు. డిపాజిట్లు, రుణాల మధ్య సమన్వయం సాధించాల్సిన అవసరం బ్యాంకులకు ఉందని వివరించారు. గృహ పొదుపు మొత్తాలు, బ్యాంకుల్లో డిపాజిట్లుగా వచ్చే బదులు మ్యూచువల్ ఫండ్లలోకి అధికంగా వెళ్తున్నాయని దాస్ తెలిపారు. డిపాజిట్ల వృద్ధికి మించి, రుణాల వృద్ధి పెరిగితే ఇబ్బందులు ఏర్పడొచ్చన్నారు.ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర: కొవిడ్ పరిణామాల తర్వాత ఆర్థిక వృద్ధి కోసం ప్రభుత్వంతో కలిక ఆర్‌బీఐ ఎంతో సమన్వయంతో సమర్థంగా పనిచేసిందని దాస్ పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.2% వృద్ధిరేటు సాధిస్తామనే అంచనాలపై సానుకూలంగా ఉన్నట్లు వివరించారు. లక్షిత ద్రవ్యోల్బణం 4 శాతానికి చేరుకునేందుకు అవసరమైన మార్గంలోనే కదులుతున్నట్లు పేర్కొన్నారు.

### విప్రోలో కొత్తగా 12 వేల మందికి కొలువులు!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 10 వేల నుంచి 12 వేల మంది ఉద్యోగులను నియమించుకుంటామని ఐటీ మేజర్ విప్రో ప్రకటించింది. ఇప్పటి వరకూ సంస్థలో ఉన్న ఖాళీలను ఈ ఏడాది భర్తీ చేస్తామని విప్రో సీహెచ్‌ఆర్‌ఓ సౌరవ్ గోవిల్ తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికంలో నికర లాభాల్లో 4.6 శాతం వృద్ధితో రూ.3,003.2 కోట్ల నికర లాభం సాధించినట్లు విప్రో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నట్లు వివరించింది. విప్రో ఆర్థిక ఫలితాల వెల్లడి నేపథ్యంలో గురువారంతో పోలిస్తే సంస్థ షేర్ 2.78 శాతం పతనంతో బీఎస్ఈలో రూ.557.25 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో క్యాంపస్, ఆఫ్ క్యాంపస్ నియామకాల ద్వారా కొత్త ఉద్యోగులను నియమించుకుంటామని విప్రో వెల్లడించింది. జూన్ నెలాఖరు నాటికి కంపెనీలో 2,34,391 మంది ఉద్యోగులు పని చేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుత త్రైమాసికంలోనే మూడు వేల నియామకాలు చేపడతామని వివరించింది. గ్లోబల్ బేస్డ్ డిమాండ్ కు అనుగుణంగా నిపుణులను నియమించుకుంటామని సౌరవ్ గోవిల్ తెలిపారు. విప్రోతోపాటు ఐటీ మేజర్లుగా ఉన్న ఇన్ఫోసిస్, టీసీఎస్ 20 వేల నుంచి 40 వేల మంది ఉద్యోగులను నియమించుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అల్ట్రాటెక్ ఆదాయం రూ.18,069 కోట్లు

అల్ట్రాటెక్ సిమెంట్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో రూ.1,696.59 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.1,688.45 కోట్లతో పోలిస్తే పెద్దగా మార్పులేదనే చెప్పాలి. అమ్మకాల ద్వారా వచ్చిన నగదు తగ్గడం, ముడి పదార్థాల వ్యయాల్లో స్వల్ప పెరుగుదల ఇందుకు కారణాలు. కార్యకలాపాల ఆదాయం రూ.17,737.10 కోట్ల నుంచి 1.87% పెరిగి రూ.18,069.56 కోట్లకు చేరుకుంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో విక్రయాల పరిమాణం 7% పెరిగి 31.95 మిలియన్ మెట్రిక్ టన్నులుగా నమోదైంది. విక్రయాల ద్వారా వచ్చిన నగదు మాత్రం 5.7% తగ్గిందని కంపెనీ తెలిపింది. మొత్తం వ్యయాల్లో 15% వాటా ఉండే ముడి పదార్థాల ధరలు 1% పెరిగాయి. ముఖ్యంగా ఫ్లైయాష్, శ్లాగ్ ధరలు పెరిగాయి. అయితే రవాణా వ్యయం 5%, ఇంధన వ్యయం 17% తగ్గడం కాస్త ఉపశమనం కలిగించింది. కంపెనీ మొత్తం ఆదాయం 1.81% వృద్ధి చెందిన రూ.18,235.30 కోట్లకు చేరింది. సామర్థ్య విస్తరణ ప్రణాళిక ప్రకారంగానే: అనుకున్న ప్రకారంగానే సామర్థ్య విస్తరణ ప్రణాళికను ముందుకు తీసుకెళుతున్నట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ అయిన అల్ట్రాటెక్ చెబుతోంది. 2023-24లో 13.3 మి. టన్నుల సామర్థ్యాన్ని జత చేసిన ఈ కంపెనీ, సమీక్షిస్తున్న త్రైమాసికంలో మరో 8.7 మి. టన్నులను చేర్చింది. 2022 జూన్‌లో ప్రకటించిన విధంగా, 22.6 మిలియన్ టన్నుల రెండో దశ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో సాగుతున్నట్లు పేర్కొంది. ఈ సామర్థ్యాల వాణిజ్య ఉత్పత్తి ప్రస్తుత/వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో దశలవారీగా జరుగుతుందని వివరించింది. 2023 అక్టోబరులో ప్రకటించిన మూడో దశ ప్లాంట్ల పనులు కొన్ని ప్రాంతాల్లో మొదలైనట్లు చెప్పింది.

## టాటా నుంచి సరికొత్త కర్వ్ కూపే ఎస్‌యూవీ..



టాటా మోటార్స్ తన సరికొత్త కర్వ్ కూపే ాఖఎని ఆవిష్కరించింది. ఈ కూపే ఎస్‌యూవీతో కంపెనీ భారతీయ మార్కెట్లో కొత్త శకాన్ని కూడా ప్రారంభించింది. కంపెనీ కర్వ్ ఐసీఈ, ఈవీ మోడల్‌లను పరిచయం చేసింది.ఇది పెట్రోల్, డీజిల్ ఇంజన్ ఆప్షన్‌లలో లాంచ్ చేయబడుతుంది. భారత మార్కెట్లో ఇదే మొదటి కూపే తరహా ఎస్‌యూవీ. అటువంటి పరిస్థితిలో దీనికి పోటీ అంటూ ఏదీ లేదు. ఈ రెండు మోడళ్లను ఆగస్టు 7న కంపెనీ అధికారికంగా విడుదల చేయనుంది. మిడ్ సైజ్ ఎస్‌యూవీ విభాగంలోకి వచ్చే కర్వ్, పెట్రోల్-డీజిల్, ఎలక్ట్రిక్ వెర్షన్‌లో అందుబాటులో ఉండబోతోంది. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర మాట్లాడుతూ భారతీయ ఎస్‌యూవీ రంగంలో టాటా మోటార్స్ అగ్రగామిగా నిలిచిందన్నారు. వినూత్న డిజైన్ల ద్వారా మేము ఈ విభాగంలో మా బలమైన ఉనికిని పదే పదే ఏర్పాటు చేసుకున్నాము. పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడానికి దేశంలో మొట్టమొదటి కూపే ఎస్‌యూవీని కర్వ్ రూపంలో పరిచయం చేశామన్నారు. కర్వ్ కూపే-స్టైల్ ఎస్‌యూవీ ఏరోడైనమిక్స్ చాలా భిన్నంగా ఉంటాయి. దాని సహాయంతో ఇది వేగంలో సహాయపడుతుంది. వంపు, వాలు గాలికి వ్యతిరేకంగా వేగంగా కదలడానికి సహాయపడుతుంది. ఇది పెద్ద చక్రాలు, పెద్ద గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి ఉంది. ఇది రహదారిపై గొప్పగా చేస్తుంది. కంపెనీ దీన్ని రెండు కొత్త కలర్ షేడ్స్‌లో ప్రదర్శిస్తోంది.

### బీపీసీఎల్ లాభంలో 73% క్షీణత

భారత్ పెట్రోలియం కార్పొరే షన్ లిమిటెడ్ (బీపీసీఎల్), ఏప్రిల్- జూన్ త్రైమాసికం లో రూ.2,841.55 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.10,644.30 కోట్లతో పోలిస్తే ఇది 73% తక్కువ. ముడి చమురు శుద్ధిపై మార్జిన్లు తగ్గడం, ఇంధన ధరల్లో కోత వల్ల విక్రయ మార్జిన్లపై ప్రభావం పడటం ఇందుకు కారణమైంది. ఈ ఏడాది జనవరి- మార్చి లాభం రూ.4,789.57 కోట్లతో పోల్చినా కూడా, ఏప్రిల్-జూన్ లాభం భారీగా తగ్గడం గమనార్హం. సమీక్షా త్రైమాసికంలో ముడి చమురును ఇంధనంగా మార్చడం ద్వారా ఒక్కో బ్యారెల్‌పై 7.86 డాలర్లను బీపీసీఎల్ ఆర్జించింది. 2023-24 ఇదే సమయంలో ఇది 12.64 డాలర్లుగా ఉందవి. కార్యకలాపాల ఆదాయం దాదాపుగా మార్పు లేకుండా రూ.1.28 లక్షల కోట్లుగా నమోదైంది.అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినా, దేశీయంగా డీజిల్, పెట్రోల్ ధరల్లో మార్పు చేయనందున గతేడాది బీపీసీఎల్ ఆకర్షణీయ లాభాలు నమోదు చేసింది.అయితే దేశీయంగా సాధారణ ఎన్నికల ముందు పెట్రోలు, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 మేర తగ్గించడంతో, విక్రయ మార్జిన్లపై ప్రభావం పడింది. ముడి చమురు ముడి ఉత్పత్తి, అంత్య ఉత్పత్తి ధరల మధ్య వ్యత్యాసం 2022-23 గరిష్ఠాల నుంచి దిగివచ్చింది. ముడి చమురు బ్యారెల్ ధర 82- 85 డాలర్ల శ్రేణిలో స్థిరంగా ఉంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో 10.11 మిలియన్ టన్నుల ముడి చమురును సంస్థ శుద్ధి చేసింది. ఏడాదిక్రితం ఇదే సమయంతో పోలిస్తే ఇందులో ఎటువంటి మార్పు లేదు.

## స్పోర్ట్స్

## జులియా పోరాటం వృథా.. బోణీ కొట్టిన థాయ్‌లాండ్




మహిళల ఆసియా కప్‌లో థాయ్‌లాండ్ జయభేరి మోగించింది. శనివారం మలేషియా పై ఉత్కంఠ పోరులో 20 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత నన్నాపట్ కొంచరొంకాయ్ (40), ఫన్నితా మయా(29)లు బ్యాటుతో బాదేయగా ఆ తర్వాత బౌలర్లు ప్రత్యర్థిని 111 పరుగులకే కట్టడి చేశారు. స్వల్ప ఛేదనలో థాయ్ బౌలర్లను ఉతికేసిన మలేషియా ఓపెనర్ వాన్ జులియా(52) అర్ధ శతకంతో మెరిసింది. అయితే.. మిడిలార్డర్, టెయిలెండర్ల వైఫల్యంతో మలేషియా అనూహ్యంగా ఓటమి పాలైంది. మెగా టోర్నీలో బోణీ కొట్టిన థాయ్‌లాండ్ గ్రూప్ బి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. రెండో రోజు గ్రూప్ బి తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్, మలేషియాలు దంబుల్లా స్టేడియం వేదికగా నువ్వానేనా అన్నట్టు తలపడ్డాయి. తొలుత నన్నాపట్ కొంచరొంకాయ్ (40), ఫన్నితా మయా(29)లు రాణించడంతో థాయ్‌లాండ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 133 రన్స్ కొట్టింది. అనంతరం ఛేదనలో మలేషియాకు ఓపెనర్లు వినిఫ్రెడ్ దురైసింగమ్(22), వాన్ జులియా(52)లు శుభారంభిచ్చారు. తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. కానీ, థాయ్‌లాండ్ బౌలర్లు వరుసగా వికెట్లు తీసి ఒత్తిడి పెంచగా.. ఆ తర్వాత వచ్చిన వాళ్లంతా చేతులెత్తేయడంతో మలేషియా ఓటమి చవిచూసింది.

## బంతితో బంగ్లాను వణికించి.. బ్యాటుతో బాదేసిన శ్రీలంక



మహిళల ఆసియా కప్‌లో ఆతిథ్య శ్రీలంక బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లోనే బంగ్లాదేశ్ పై లంక భారీ విజయం సాధించింది. దంబుల్లా స్టేడియంలో బంగ్లాను బంతితో వణికించిన శ్రీలంక.. ఆ తర్వాత బ్యాటుతోనూ బాదేసి విజయ గర్జన చేసింది. ఓపెనర్ విష్మి గుణరత్నే (52) హాఫ్ సెంచరీతో కదం తొక్కగా.. 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో సొంతగడ్డపై చమరి ఆటపట్టు సేన టైటిల్ వేటను ఘనంగా మొదలెట్టింది.స్వదేశంలో జరుగుతున్న ఆసియా కప్‌లో శ్రీలంకకు అదిరే ఆరంభం లభించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన లంక గ్రూప్ బిలోని బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది. టాస్ గెలిచిన బంగ్లాను బౌలర్లు బెంబేలెత్తించారు. పవర్ ప్లేలోనే నాలుగు కీలక వికెట్లు తీసి ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేశారు. ఆ దశలో కెప్టెన్ నిగర్ సుల్తానా (48 నాటౌట్) అద్భుత పోరాటంతో బంగ్లా కోలుకుంది. అయితే.. ఆమెకు సహరించేవాళ్లు కరువయ్యారు. దాంతో, నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 8 వికెట్ల నష్టానికి 118 పరుగులకే పరిమితం చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని లంక ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ విష్మి గుణరత్నే(52) మెరుపు ఇన్నింగ్స్ ఆడి శుభారంభాన్ని ఇచ్చింది. ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ(33), కవిశ దిల్హారి(12 నాటౌట్)లు జట్టును విజయ తీరాలకు చేర్చారు.

### సీనియర్ త్రయానికి షాక్.. అందుకు 'నో' చెప్పిన బోర్డు

పాకిస్థాన్ సీనియర్ ఆటగాళ్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు భారీ షాకిచ్చింది. గ్లోబల్ టీ20 కెనడాలో ఆడేందుకు కెప్టెన్ బాబర్ ఆజాం, ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్‌తో పాటు పేసర్ షాహీన్ అఫ్రిదీలక అనుమతి నిరాకరించింది. స్వదేశంలో సిరీస్‌ల దృష్ట్యా ఈ సీనియర్ త్రయానికి పీసీబీ ఎన్‌వోసీ ఇవ్వలేదు. ఈ ఏడాది ఆగస్టు నుంచి వచ్చే ఏడాది మార్చి వరకూ పాక్ జట్టుకు సొంతగడ్డపై బిజీ షెడ్యూల్ ఉంది. ఈ నేపథ్యంలో కీలక ఆటగాళ్లు అయిన ఈ ముగ్గురిపై వర్క్ లోడ్ పడకూడదనేది పీసీబీ ఆలోచన. అందుకనే గ్లోబల్ టీ20 కెనడాలో ఆడేందుకు వీళ్లకు నో చెప్పింది. గ్లోబల్ టీ20 కెనడా జూలై 25వ తేదీన షురూ కానుంది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు పోటీ పడనున్నాయి.




## ఫైనల్లో నాదల్.. రెండేండ్ల కల సాకారం



టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ మట్టి కోర్డులో అదరగొడుతున్నాడు. ఒలింపిక్స్ పోటీలకు సన్నద్ధమవుతున్న నాదల్ బస్టాడ్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టాడు. శనివారం జరిగిన సెమీ ఫైనల్లో స్పెయిన్ బుల్ డుజె అజ్డుకోవిక్‌ను చిత్తుగా ఓడించాడు. అడ్జుకోవిక్ ధాటికి నాదల్ తొలి సెట్ కోల్పోయాడు. అయితే.. చాంపియన్ ఆటగాడైన అతడు ఒత్తిడికి లోనవ్వలేదు. రెండో సెట్‌లో పుంజుకొని.. మూడో సెట్ కూడా కైవసం చేసుకొని అడ్జుకోవిక్ ఫైనల్ ఆశలకు తెరదించాడు. తద్వారా బస్టాడ్ ఓపెన్ టోర్నీలో నాదల్ రెండేండ్ల తర్వాత తొలిసారి టైటిల్ పోరులో ఆడబోతున్నాడు. క్లే కోర్టు కింగ్‌గా పేరొందిన నాదల్ పురుషుల సింగిల్స్‌లో 22 గ్రాండ్‌స్లామ్స్ కొల్లగొట్టాడు. అయితే.. గత రెండేండ్లుగా గాయాల కారణంగా అతడు పలు టోర్నీలకు దూరమయ్యాడు. ఈ ఏడాది కూడా గాయం తిరగబెట్టడంతో తనకు అచ్చొచ్చిన ఫ్రెంచ్ ఓపెన్‌లో నుంచి కూడా అర్థాంతరంగా వైదొలిగాడు. ప్రస్తుతం బస్టాడ్ ఓపెన్‌తో ఫామ్ అందుకున్న ఈ స్పెయిన్ లెజెండ్ ప్యారిస్ ఒలింపిక్స్‌లో పతకంపై గురి పెట్టాడు. విశ్వ క్రీడల్లో అతడు వింబుల్డన్ విజేత కార్లోస్ అల్కరాజ్ జతగా డబుల్స్ ఆడనున్నాడు.

# సినిమా

## రష్మికకు షాక్ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ?




మోస్ట్ బ్యూటిఫుల్ నటీమణి రష్మిక మందన "ఛలో" అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ మూవీ తోనే ఈమెకు అద్భుతమైన విజయం , సూపర్ క్రేజ్ తెలుగులో దక్కాయి.ఆ తర్వాత ఈమెకు అనేక తెలుగు సినిమాలలో అవకాశాలు దక్కడం , అందులో చాలా మూవీలు అద్భుతమైన విజయాలు అందుకోవడంతో చాలా తక్కువ కాలంలో ఈమె టాలీవుడ్ ఇండస్ట్రీ లో టాప్ హీరోయిన్ స్థాయికి వెళ్ళిపోయింది. ఇకపోతే ప్రస్తుతం ఈమె చేతిలో అనేక క్రేజీ సినిమాలు ఉన్నాయి. కొంత కాలం క్రితం రష్మిక "పుష్ప పార్ట్ 1" మూవీ లో హీరోయిన్ గా నటించి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది. ప్రస్తుతం ఈమె పుష్ప పార్ట్ 2 మూవీ లో నటిస్తోంది. ఈ మూవీ ని డిసెంబర్ 6 వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ మూవీ పై ఇండియా వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఇకపోతే తాజాగా ఈ ముద్దు గుమ్మ చేతి వరకు వచ్చిన ఒక ఆఫర్ మరో క్రేజీ బ్యూటీ కొట్టేసినట్లు తెలుస్తోంది. నాచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరికొన్ని రోజుల్లో ఓ మూవీ స్టార్ట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శ్రీకాంత్ ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. ఇకపోతే ఈ మూవీ లో నానికి జోడిగా మొదట ఈ దర్శకుడు రష్మిక ను తీసుకోవాలి అనుకున్నాడట. ఈమెకు కథను కూడా వినిపించగా ... ఈమె కూడా ఈ సినిమాలో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. కాకపోతే ఆ తర్వాత నాని సినిమాలో హీరోయిన్ పాత్రకు రష్మిక కంటే జాన్వి బాగుంటుంది అనే ఉద్దేశా నికి మూవీ బృందం రావడంతో ఈమెను పక్కన పెట్టి జాన్వీ నీ సంప్రదించారట. జాన్వి కూడా ఈ సినిమాలో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ బ్యూటీ తోనే ప్రొసీడ్ కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలా రష్మిక ను అనుకున్న ప్లేస్ లో జాన్వి ఎంట్రీ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.



## డార్లింగ్‌కి వస్తున్న రెస్పాన్స్ సూపర్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్‌ని రాబట్టుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ,'నిన్న శ్రీరాములు థియేటర్, ట్రిపుల్ ఏ లో ప్రీమియర్స్ హౌస్ ఫుల్ షోస్ చూసిన తర్వాత చాలా మంచిగా అనిపించింది. క్రౌడ్ రెస్పాన్స్ అదిరిపోయింది. కామెడీ, ఎమోషన్స్‌కి అద్భుతంగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా చూసిన మా అమ్మ క్లాప్స్ కొట్టడం చాలా ఆనందంగా అనిపించింది. మహిళా ప్రేక్షకులు చాలా బాగా కనెక్ట్ అయ్యారు. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరి నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది' అని తెలిపారు. "ఇదొక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఎక్కువమంది ఫ్యామిలీ ఆడియెన్స్, అమ్మాయిలు సినిమాని, దర్శితో నా కెమిస్ట్రీని చాలా ఇష్టపడుతున్నారు' అని హీరోయిన్ నభా నటేష్ చెప్పారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ,'మేము ఊహించినట్లే ఆడియెన్స్‌కి ఈ సినిమా అద్భుతంగా రీచ్ అయ్యింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియోన్స్ బాగా ఇష్టపడుతున్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఫ్యామిలీ, మహిళా ప్రేక్షకులు మా 'డార్లింగ్'ని ఇష్టపడతారని ఆశిస్తున్నాం' అని అన్నారు.




## ఉత్తమ నటుడిగా రానా దగ్గుబాటి

టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి బెస్ట్ యాక్టర్ అవార్డును అందుకున్నాడు. ఆయన నటించిన బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ రానా నాయుడు గాను ఈ అవార్డును అందుకున్నాడు. ఇండియన్ బుల్లితెర నటులు ప్రతిష్టాత్మకమైనదిగా భావించే ఇండియన్ టెలీ అవార్డ్స్ 2024 అవార్డ్స్ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ఉత్తమ నటు డి విభాగంలో రానా అవార్డును గెలుచుకున్నారు. అయితే ఈ వేడుకకు రానా అటెండ్ కాకపోవడంతో ఆయన తరఫున ఈ అవార్డును సిరీస్ దర్శకుడు కరన్ హన్సుమాన్ అందుకున్నాడు. టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికా ర్డు వ్యూస్ సాధించింది. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమన్ డైరెక్ట్ చేసిన రానా నాయుడులో సుచిత్ర పిళ్లై, గౌరవ్ చోప్రా, సుర్వీన్ చావ్లా, ప్రియా బెనర్జీ, ఆదిత్యా మీనన్, అభిషేక్ బెనర్జీ, సుశాంత్ సింగ్, మిలింద్ పాఠక్, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఇక ఈ సిరీస్‌కు సీజన్ 2 కూడా రాబోతుంది. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. బాధపడకండి, మీ సమస్యలన్నీ సరిచేసేందుకు నాయుడులు తిరిగొస్తున్నారు. రానా నాయుడు సీజన్ 2 త్వరలో రాబోతోంది.. అంటూ రిలీజ్ చేసిన సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. తాజాగా సీజన్ 2 ఎప్పుడు మొదలవుతుందో తెలియజేసే అప్‌డేట్ తెరపైకి వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మార్చి 25న షూటింగ్ షురూ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే ఉండబోతుందట.

## ఆపరేషన్ రావణ్ రిలీజ్‌కి రెడీ

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వారం రోజుల ముందుగా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్ర ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యా సాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉంది. కాంచి, రాకెట్ రాఘవ, రఘు కుంచె, కెఎ పాల్ రాము, టీవీ5 మూర్తి, కార్తీక్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్: లక్ష్మీ లోహిత్ పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్: నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కోరియోగ్రఫీ: జేడీ, ఛాయాగ్రహణం: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి, రచన-దర్శకత్వం: వెంకట సత్య.



# మహంకాళి బోనాలకు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** ఆషాఢ మాస బోనాలు హైదరాబాద్ లో ఘనంగా జరుగుతున్నాయి. ఆషాఢంలో వచ్చే ప్రతి గురువారం, ఆదివారం బోనాల జాతర జరుగుతుంది. జూలై 21 ఆదివారం ఉజ్జయని మహంకాళి బోనాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు ఆలయ సిబ్బంది. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 21,22 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఉజ్జయిని మహంకాళి ఆలయానికి 2 కిలోమీటర్ల వరకూ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికుల కోసం

ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులను పోలీసులు ముందుగానే అప్రమత్తం చేశారు పోలీసులు. ప్లాట్‌ఫారమ్ నంబర్ 1కి బదులుగా ప్లాట్‌ఫారమ్ నంబర్ 10 నుంచి స్టేషన్లోకి వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. కర్బలా మైదాన్, రాణిగంజ్, రాంగోపాల్‌పేట్ ఓల్డ్ పీఎస్, ప్యారడైజ్, సంగీత్ ఎక్స్ రోడ్, ప్యాట్నీ ఎక్స్ రోడ్, పార్క్‌లేన్, బాటా, బైబిల్ హౌస్, మినిస్టర్ రోడ్, రసూల్‌పురా వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలన్నారు.

**మూసేస్తున్న రోడ్లు ఇవే**

టొబాకో బజార్ నుంచి మహంకాళి టెంపుల్‌కు వచ్చే రోడ్
బాటా ఎక్స్ రోడ్ నుంచి రాంగోపాల్ పేట పీఎస్ వరకు రోడ్ క్లోజ్ చేస్తారు జనరల్ బజార్ రోడ్ , ఆదయ్య ఎక్స్ రోడ్ మూసివేస్తారు జాతరకు వచ్చే వారి కోసం… హరిహర కళా భవన్, మహబూబ్ కాలేజ్, ఓల్డ్ జైల్ ఖానా ఓపెన్ ప్లేస్, ఇస్లామియా హై స్కూల్, గవర్నమెంట్ అదయ్య మెమోరియల్ హై స్కూల్, అదయ్య ఎక్స్ రోడ్, రాణిగంజ్, సికింద్రాబాద్, మహాత్మా గాంధీ విగ్రహం, ఓఉ రోడ్, బెల్సన్ తాజ్ హోటల్, అంజలి థియేటర్, పరేడ్ గ్రౌండ్ లో పార్కింగ్ స్థలాలు కేటాయించారు. సికింద్రాబాద్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వెళ్లాల్సిన ఖీఅ బస్సులు చిలకలగూడ ఎక్స్ రోడ్డు మీదుగా గాంధీ ఆస్పత్రి, ముషీరాబాద్ ఎక్స్ రోడ్డు, కవాడిగూడ, మారియట్ హోటల్ మీదుగా మళ్లిస్తారు. సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే ఆర్టీసీ బస్సులు బేగంపేట నుంచి క్లాక్ టవర్, ప్యాట్నీ ఎక్స్ రోడ్డు, ఎస్‌బీఐ ఎక్స్ రోడ్డు మీదుగా మళ్లిస్తారు. బైబిల్ హౌస్ నుంచి సికింద్రాబాద్ వచ్చే వాహనాలను సజ్జనల్ స్ట్రీట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లేదా హిల్ స్ట్రీట్, రాణిగంజ్ మీదుగా మళ్లించనున్నారు. ాఃఎ ఎక్స్ రోడ్డు నుంచి ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే వాహనాలను ప్యాట్నీ ఎక్స్ రోడ్డు, ప్యారడైజ్, మినిస్టర్ రోడ్ లేదా క్లాక్ టవర్, సంగీత్ ఎక్స్ రోడ్డు, సికింద్రాబాద్ స్టేషన్, చిలకలగూడ, ముషీరాబాద్ ఎక్స్ రోడ్డు, కవాడిగూడ, మారియట్ హోటల్ మీదుగా మళ్లిస్తారు. ప్యారడైజ్ నుంచి బైబిల్ హౌస్ వైపు వెళ్లే వాహనాలు ఆర్‌పి రోడ్, ఎస్‌బిఐ ఎక్స్ రోడ్ లేదా ప్యారడైజ్ మీదుగా మళ్లిస్తారు. హకీంపేట, బోయిన్‌పల్లి, బాలానగర్, అమీర్‌పేట నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే ఆర్టీసీ బస్సులను క్లాక్ టవర్ వరకు మాత్రమే అనుమతిస్తారు. మళ్లీ ప్యాట్నీ, ఎస్‌బీఐ ఎక్స్ రోడ్డు మీదుగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి ఉంటుంది



# కుల గణన జరిపి కాంగ్రెస్ మాట నిలబెట్టుకోవాలి





సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర





**సూర్యాపేట, జూలై 20 (స్వచ్ఛ తెలంగాణ):** సమగ్ర కుల గణన జరిపి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సమగ్ర కుల గణన సాధన యాత్రలో భాగంగా శనివారం సూర్యాపేట లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ముందుకెళ్ళడం స్వాగతిస్తున్నామని, ఇతర ఇతర కారణాల చేత సమగ్ర కుల గణన చేపట్టకుండా తాత్సారం చేస్తే సహించేది లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీల వాటా తేల్చి స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టసభలలో రిజర్వేషన్ లు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. దేశంలోని మెజారిటీ ఓబీసీల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుందారపు గణేశా చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యాం కురుమ, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, నగేష్ ముదిరాజ్, బైరీ వెంకన్న, మన్సూర్ గౌడ్, సంపత్, రాంబాబు వివిధ బిసి కుల సంఘాల రాష్ట్ర జిల్లాల నాయకులు బీసీ నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే





**గుంతలున్నాయి జాగ్రత్త.**

**ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.**

**తుతూ… మంత్రంగానే మరమ్మతులు**

**, శంకర్ పల్లి జూలై 20 :( స్వచ్ఛ తెలంగాణ)** శంకర్ పల్లి ప్రధాన చౌరస్తా నుండి పత్తేపురం ఫ్లై ఓవర్ వరకు గుంతల మయమైనా రోడ్లు. చిన్నపాటి వర్షానికి నగర రోడ్లు చిత్రంగా మారుతున్నాయి. ఎక్కడికక్కడే కంకరతేలి గుంతలు ఏర్పడడంతో ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు, నడక మార్గాన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ముందే రోడ్లను మరమ్మతులు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని పలువురు మండిపడుతున్నారు. నిత్యం వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, వాహనదారులు ప్రయాణించడానికి వణుకుతున్నారు. ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలు గుబులు పుట్టిస్తున్నాయి. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

**ఇంజనీర్ల పర్యవేక్షణ ఏది…**

ఆర్ అండ్ బి ఇంజనీర్ల పనితీరుపై నగరవాసులు మండిపడుతున్నారు. రోజువారీగా పనులు సైతం పెండింగ్ లో పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారుల మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాలనీ రోడ్లతో పాటు అంతర్గత రోడ్డు మరింత అధ్వానంగా మారాయి. కంకర తేలి గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తే రోడ్లపై నీరు నిలవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## శ్రీరెడ్డిపై కేసు

**కర్నూలు :** సినీ నటి శ్రీరెడ్డిపై కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలపై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నేత రాజు యాదవ్ కంప్లైంట్ చేశారు. దీంతో శ్రీరెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కాగా, ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు లోకేశ్, అనిత సహా కొందరు టీడీపీ నేతలపైనా శ్రీరెడ్డి సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారనే విమర్శలున్నాయి. ఎన్నికల తర్వాత కూడా సీఎం, ఆయన కుటుంబంపై అసభ్యకర కామెంట్స్ చేశారని.. వీడియోల రూపంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. శ్రీరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం

**నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా**

**బీజేవైఎం దీక్షలో బీజేఎల్పీ నేత ఏలేటి**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతను పూర్తిగా విస్మరించి, తీవ్ర అన్యాయం చేసిండాంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం చేస్తునారని బీజేఎల్పీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా బీజేవైఎం దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనకు వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తోందన్నారు.మన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు మనకు వస్తాయని యువత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడారన్నారు.యువత డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాల కల్పన, రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధి కోసం రూ. 10 లక్షల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాటమార్చి అన్యాయం చేసిందని విమర్శించారు.డిమాండ్ల సాధన కోసం నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జ్ లతో, కేసులు, నిర్భంధాలతో అణచివేస్తున్నరన్నారు.నిరుద్యోగులకు అండగా బిజెపి నిలుస్తుందని తెలిపారు.నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడుతామన్నారు.రేవంత్ బాబా 11 దొంగలుగా మంత్రులు ఎక్కడికక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసుకుని పాలన నడిపిస్తున్నరని దుయ్యబట్టారు.

## వంద రోజుల్లో స్వర్ణకారుల కార్పొరేషన్‌కి అడుగులు

**ముందుకు వచ్చిన మంత్రి నారా లోకేష్ అభినందనలు**

**ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్**

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అత్యవసర సమావేశం విజయవాడ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యాలయం స్టీరింగ్ కమిటీ సభ్యులు ధనాలకోట శ్రీనివాసరావు వాసు గారు పంచుమర్తి శ్రీనివాసరావు గార్ల తొ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేసన శివ భావనారాయణ ఎం పోతులూరి ఆచారి నవ్యాంధ్ర కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జింక దివ్య నారాయణ కడారు వెంకటేశ్వర్ రావు విజయవాడ గవర్నర్ పేట కామాక్షి స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కడారు హేమ సుందర్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెంట కిరణ్ పాల్గొన్నారు. రాష్ట్రాంలో ప్రస్తుత స్వర్ణకారుల పరిస్థితి నూతనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన సమావేశం ఆగస్టు 10వ తారీఖు విజయవాడలో స్వర్ణకార గోల్డ్ అప్రైజర్లను బ్యాంకుల్లో పర్మినెంట్ ఉద్యోగులుగా కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో పెట్టి తీర్మానం చేయాలని డిమాండ్ తో సమావేశం మరియు ఇతర అంశాలు 19 జులై తెనాలి శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం పెద్దలతో జరిగిన సమావేశం వివరాలు ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు పలు సూచనలు రాష్ట్ర కమిటీకి సూచించారు

## నాణ్యతగా మరుగుదొడ్లు, బాత్ రూం తదితర మరమ్మతులు చేపట్టాలి

**గురుకులంలో పిల్లల పూర్తి బాధ్యత సదరు ఉపాధ్యాయులది, సిబ్బందిదే:**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**




**తిరుపతి :** డా. బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలై కోలుకుంటున్న నేపథ్యంలో సదరు డా. బి ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చేపడుతున్న బాత్ రూం లు, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ తదితర మరమ్మత్తులు నాణ్యతగా పూర్తి స్థాయిలో చేయాలని, విద్యార్థుల బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చేపడుతున్న బాత్ రూంలు, మరుగు దొడ్ల తదితర మరమ్మతులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి వాటి ఫ్లోరింగ్ పూర్తి తొలగించి టైల్స్ ఏర్పాటు, తలుపులు, ఎలక్ట్రికల్ వర్క్స్, రన్నింగ్ వాటర్ తదితరాలను నాణ్యతగా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని సదరు పనులు చేపట్టిన ఇంజనీరింగ్ అధికారులను, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సదరు మరమ్మతులకు అంచనా విలువ సుమారు రూ. 56 లక్షలు కాగా ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ, తాడేపల్లి వారు రూ.25 లక్షలు విడుదల చేశారని, మిగిలిన మొత్తాన్ని ఏర్పాటు చేయనున్నామని పనులు నాలుగు ఐదు రోజుల్లో పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో నమ్మకంగా గురుకుల పాఠశాలలో వారి పిల్లలను ఉంచడం వలన మన బాధ్యత ఎక్కువగా ఉంటుందని, వారిని మన సొంత పిల్లల్లా జాగ్రత్తగా చూసుకోవాలని, విద్యార్థుల పూర్తి బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ, ఏపీ ఈడబ్ల్యూఐడిసి బాలసుబ్రమణ్యం రెడ్డి, మునిసిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, ఎంపిడిఓ మాధవి లత ఎఈ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్ :** తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్, ఎంఆర్ఐ ఆధునిక వైద్య పరీక్షా కేంద్రాలతో పాటు ఫిజియోథెరఫీ యూనిట్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఫార్మసీని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. తరువాత తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిని ఆయన సందర్శించారు.

# మరోసారి నిపా వైరస్ కలకలం



నిపా వైరస్ మరోసారి కేరళను వణికిస్తున్నది. మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. ఈ క్రమంలో కేరళ ప్రభుత్వం హై అలెర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సదరు బాలుడికి నిపా వైరస్ సోకినట్లుగా నిర్ధారించిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. ప్రస్తుతం బాలుడు ప్రైవేటు ఆసుప్రతిలో వెంటిలెటర్‌పై చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. బాలుడిని త్వరలోనే కోజికోడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బాలుడి కాంటాక్టులను ట్రేస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. హై రిస్క్ కాంటాక్టులను విభజించి.. నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు పేర్కొన్నారు. ముందుజాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఆరోగ్యశాఖ అప్రమత్తం..**

మరోసారి నిపా కేసులు వెలుగు చూడడంతో ప్రోటోకాల్ అమలులోకి తీసుకువచ్చింది. ఆరోగ్యశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి మలప్పురం, కోజిక్కోడ్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించి.. కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సిబ్బంది, జనం మాస్కులు ధరించేలా చూడాలని చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో కేరళలో నిపా వైరస్ కేసులు నమోదయ్యాయి. కేరళలోని కోజికోడ్‌లో ప్రభావం ఎక్కువగా కనిపిచింది. కేరళలో వైరస్ విస్తరించే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేశారు. గత అక్టోబర్‌లో ఐసీఎంఆర్ ఉత్తర కోజికోడ్ జిల్లాలోని మారుతోంకరా నుంచి సేకరించిన గబ్బిలాల నమూనాల్లో నిపా వైరస్ యాంటీబాడీస్ ఉన్నట్లు నిర్ధారించింది.

**లక్షణాలు ఇవే..**

నిపా వైరస్ కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. వైరస్ సోకిన వారిలో మొదట్లో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. నిపా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులు, మెదడుపై దాడి చేస్తుంది. లక్షణాల్లో దగ్గు, గొంతునొప్పి నుంచి వేగంగా శ్వాస తీసుకోవడం, జ్వరం, వికారం, వాంతులు, జీర్ణాశయాంతర సమస్యలు కనిపిస్తాయి. ఈ వైరస్ మెదడువాపునకు కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో కోమాలోకి వెళ్లడంతో పాటు మరణం సంభవించే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నిపా వైరస్ అంటే..**

నిపా వైరస్ అనేది గబ్బిలాల ద్వారా సంక్రమించే జూనోటిక్ వైరస్. మానవులతో పాటు ఇతర జంతువులకు సైతం సోకుతుంది. ఈ వైరస్ కారణంగా మరణాల రేటు ఎక్కువగానే ఉంటుంది. 40 నుంచి 75శాతం వరకు మరణాల రేటు ఉంటుంది. ఆగ్నేయ ఆఫ్రికా, ఆగ్నేయ ఆసియాలో నిపా వైరస్ కేసులు నమోదయ్యాయి. నిపా వైరస్? సోకిన 14 రోజుల నుంచి 45 రోజుల మధ్యలో వ్యాధి నయమవుతుంది. కోలుకున్న వారిలో చాలా మంది ఆరోగ్యంగానే ఉంటారు. కానీ, 20శాతం మందిలో నరాలకు సంబంధించిన సమస్యలు ఎదురవుతాయని గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

# యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనామా

**న్యూఢిల్లీ :** యూపీఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోని రాజీనామా చేశారు. ఇంకా 5 ఏళ్ల పదవీ కాలం ఉండగానే మనోజ్ సోని.. తన పదవికి రాజీనామా చేయడం ప్రస్తుతం తీవ్ర ఊహాగానాలకు దారి తీస్తోంది. అయితే గత ఏడాది యూనియన్ పబ్లిక్ కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ సోని.. ఉన్నట్టుండి రాజీనామా చేయడం కీలకంగా మారింది. మరోవైపు.. ఇటీవల కొన్ని రోజులుగా ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వివాదం కొనసాగుతుండగా.. ఈ సమయంలో యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనా చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే మనోజ్ సోనీ రాజీనామా నిర్ణయం.. ఆయన వ్యక్తిగత కారణాలతోనే తీసుకున్నారని యూపీఎస్సీ అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి.అయితే యూపీఎస్సీ ఛైర్మన్‌గా మనోజ్ సోని.. 2023 ఏప్రిల్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక మనోజ్ సోని.. పదవీకాలం ఇంకా ఐదేళ్లు ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ వివాదం తీవ్ర సంచలనంగా మారిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అయితే పూజా ఖేద్కర్ వివాదానికి మనోజ్ సోనీ రాజీనామాకు ఎలాంటి సంబంధం లేదని.. యూపీఎస్సీ అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు 15 రోజుల క్రితమే మనోజ్ సోని.. తన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూకు సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే.. మనోజ్ సోని రాజీనామాను రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపీఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరిన మనోజ్ సోని.. గతేడాది ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.మనోజ్ సోని పదవీకాలం.. 2029 మే 15 వ తేదీ వరకు ఉంది. అయితే యూపీఎస్సీ ఛైర్మన్ పదవిలో ఉండటం ముందు నుంచీ మనోజ్ సోని సుముఖంగా లేరని తెలుస్తోంది. తనను యూపీఎస్సీ ఛైర్మన్ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఆయన అభ్యర్థించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని మనోజ్ సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి ముందు ఆయన గుజరాత్‌లోని డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వరుసగా రెండుసార్లు వీసీగా పని చేశారు.దేశంలో అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ సహా వివిధ ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపీఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్షను నిర్వహిస్తూ ఉంటుంది. ఈ పరీక్షతోనే ఐఏఎస్‌కు ఎంపికైన ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్‌పై ఇటీవల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. అమె అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. అవకతవకలు చేసినట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై ఇప్పటికే సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ.. ఆమెకు శుక్రవారం షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది.

# ల్యాండ్ జీహాద్, లవ్ జీహాద్‌ను ప్రోత్సహిస్తున్న సోరెన్

**రాంచీ:** గిరిజన ముఖ్యమంత్రిగా గిరిజనుల స్థితిగతులను పట్టించుకోవడానికి బదులు 'ల్యాండ్ జీహాద్', 'లవ్ జీహాద్'లను జారా?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. దీంతో భూములు, జనాభా మధ్య సమతుల్యం దెబ్బతింటోందని చెప్పారు. వేలాది మంది చొరబాటుదారులు గిరిజన అమ్మాయిలను వివాహం చేసుకుని, సర్టిఫికెట్లు పొందుతున్నారని, భూములు కొనుగోలు చేస్తున్నరని అన్నారు. ఇప్పటికే గిరిజనుల జనాభా తగ్గిపోగా, రాబోయే రోజుల్లో గిరిజనుల జనాభా మరింత తగ్గిపోనుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే శ్వేతపత్రం విడుదల చేయడం ద్వారా గిరిజనుల భూములు, భౌగోళిక ముఖచిత్రం, రిజర్వేషన్లకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాంచీలో శనివారంనాడు జరిగిన జారా?ండ్ బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, జేఎంఎం-కాంగ్రెస్ కూటమి అవినీతికి పాల్పడుతూ, గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తోందని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఓటర్ల వద్దకు వెళ్లి హేమంత్ సోరెన్ ప్రభుత్వ వైఫల్యాలను వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.



**జారా?ండ్‌ను తెచ్చింది మేమే..**

జారా?ండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది, అభివృద్ధి చేసింది బీజేపీయేనని అమిత్‌షా గుర్తుచేశారు. గత పదేళ్లలో జారా?ండ్ అభివృద్ధికి కాంగ్రెస్ రూ.84 వేల కోట్లు ఇస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూ.3 లక్షల 84 వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చారని చెప్పారు. నక్సలిజంతో రాష్ట్రం ఎప్పుడూ అల్లాడుతుండేదని, మోదీ ప్రభుత్వం బీహార్, జారా?ండ్‌లలో నక్సలిజాన్ని నిర్మూలించిందని అన్నారు.

**ఆ డబ్బెవరిది?**

కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో రూ.300 కోట్లు, మినిస్టర్ పీఏ ఇంట్లో రూ.30 కోట్లు పట్టుబడ్డాయని, ఆ సొమ్ము ఎవరితో, ఎక్కడి నుంచి వచ్చిందో కాంగ్రెస్ చెప్పగలదా అని అమిత్‌షా ప్రశ్నించారు. అలాంటి అవినీతి పరులతో నడుస్తున్న కాంగ్రెస్, జేఎంఎం ఒకరితో ఒకరు అంటకాగుతున్నాయని విమర్శించారు. జారా?ండ్ సమస్యలను హేమంత సోరెన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, తన సొంత కుటుంబం అభివృద్ధి చెందితే అదే గిరిజనుల అభివృద్ధిగా ఆయన భావిస్తుంటారని విమర్శించారు. గిరిజన మహిళను భారత రాష్ట్రపతిగా చేసిన క్రెడిట్ బీజేపీదేనని చెప్పారు. ఓబీసీల సంక్షేమానికి మోదీ కట్టుబడి ఉన్నారని, వారి కోసం కమిషన్ వేసి అన్ని కేంద్ర పరీక్షల్లోనూ 27 శాతం రిజర్వేషన్ కల్పించారని, వారి హక్కులను కాపాడారని అన్నారు. మోదీ మంత్రివర్గంలో కూడా ఎక్కువ మంది వెనుకబడిన తరగతుల వారేనని, సోరెన్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి మోదీ ప్రభుత్వానికి జారా?ండ్ ప్రజలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

# వడోదరలో షాకింగ్ ఘటన.. కొంచెం అయితే ఇక అంతే..!

**గుజరాత్:** వడోదరలో ఓ పాఠశాల తరగతి గదిలో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నగరంలోని వాఘోడియా రోడ్డులోని శ్రీ నారాయణ్ గురుకుల పాఠశాల మొదటి అంతస్తులో శుక్రవారం రోజు ఈ ఘటన జరిగింది. మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసే సమయంలో తరగతి గది ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఓ విద్యార్థికి గాయాలు అయ్యాయి.

**ఘటనకు సంబంధించిన వివరాలు..**

రోజు మాదిరిగానే విద్యార్థులు శుక్రవారం రోజున నారాయణ్ గురుకుల పాఠశాలకు వచ్చారు. క్లాసులు ముగిసిన తర్వాత మధ్యాహ్నం 12:30గంటల సమయంలో ప్రశాంతంగా భోజనం చేస్తున్నారు. అయితే ఆ రోజు మాత్రం విద్యార్థులకు ఎప్పటిలాగే మామూలుగా గడవలేదు. ఏమైందో తెలీదు కానీ.. ఉన్నట్టుంది ఒక్కసారిగా మొదటి అంతస్థు గోడతో సహా సగం కూలిపోయింది. దీంతో పలువురు విద్యార్థులు కింద పడిపోయారు. ఘటనలో ఏడో తరగతి విద్యార్థి తలకు స్వల్పగాయాలు అయ్యాయి. పలు సైకిళ్లు ధ్వంసం అయ్యాయి. పాఠశాల ప్రిన్సిపల్ రూపల్ షా తెలిపిన వివరాల ప్రకారం..



మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది. హుటాహుటిన సిబ్బంది మొత్తం అక్కడికి చేరుకున్నాం. పలువురు విద్యార్థులు కిందపడిపోయి ఉన్నారు. అందులో ఒకరి తలకు గాయమైంది. అతణ్ని వెంటనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాం. మిగిలిన విద్యార్థులను సైతం సురక్షిత ప్రదేశానికి తరలించాం. విద్యార్థుల సైకిళ్ల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలంపై గోడ కూలిపోయింది. దీంతో దాదాపు 12 సైకిళ్ల వరకు దెబ్బతిన్నాయి. వెంటనే వడోదర అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చాం. పాఠశాలకు చేరుకున్న వారు వెంటనే సహాయక చర్యలు చేపట్టారని" ఆయన చెప్పారు. ప్రమాదంలో స్వల్పగాయాలతో గాయపడి చికిత్సపొందుతున్న 7వ తరగతి విద్యార్థి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. గోడ కూలిపోవడంపై పాఠశాల నుంచి తమకు ఫోన్ వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారి వినోద్ మోహితే తెలిపారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్నామని, ఓ విద్యార్థికి స్వల్పగాయాలు అయ్యాయని ఆయన చెప్పారు. చిన్నారిని వెంటనే ఆస్పత్రికి తరలించామని, శిథిలాలు తొలగించగా.. సుమారు 10నుంచి 12సైకిళ్ల ధ్వంసమై ఉన్నట్లు గుర్తించామని వినోద్ మోహితే తెలిపారు. అయితే ఘటనకు సంబంధించిన వీడియో మాత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ.1,000.. హర్యానా ఎన్నికల్లో ఆప్ హామీలు



**చండీగఢ్:** ఢిల్లీ, పంజాబ్‌లో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హర్యానా అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించింది. ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ.1,000 సాయం వంటి హామీలు ప్రకటించింది. ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ హర్యానాలో 'కేజ్రీవాల్ కి హామీలు' పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, అందరికీ ఉచిత వైద్యం, పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, మహిళలకు నెలకు రూ.1000 వంటి హామీలు అందులో ఉన్నాయి. కాగా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత సంజయ్ సింగ్‌తో కలిసి పంచకులలో ఎన్నికల ప్రచారానికి సునీతా కేజ్రీవాల్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఢిల్లీ, పంజాబ్‌లో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. మొహల్లా క్లినిక్‌ల విజయాలు, దేశ రాజధానిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గురించి ఆమె ప్రస్తావించారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ హర్యానాకు చెందిన వ్యక్తి అని సునీతా కేజ్రీవాల్ తెలిపారు. 'ఆయన (అరవింద్ కేజ్రీవాల్) హర్యానాలోని హిసార్‌లో పెరిగాడు. ఈ కుర్రోడు (అరవింద్ కేజ్రీవాల్) దేశ రాజధానిని పాలిస్తాడని కలలో కూడా ఎవరూ ఊహించలేదు. ఇది చిన్న విషయం కాదు. ఇది ఒక అద్భుతం కంటే తక్కువ కాదు. ఆయన ఏదైనా గొప్పగా చేయాలని భగవంతుడు కోరుకుంటాడని నా నమ్మకం' అని అన్నారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ జీరో నుంచి ప్రారంభించి, సొంత పార్టీని స్థాపించి ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారని సునీతా కేజ్రీవాల్ ప్రశంసించారు. పెద్ద నాయకులు చేయలేని పనులు ఆయన చేశారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అరవింద్ కేజ్రీవాల్‌ను ఆయన పనుల ద్వారా గుర్తిస్తున్నారని అన్నారు. అయితే ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో హర్యానాలో ఎన్నికల ప్రచార బాధ్యతలను ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ చేపట్టారు.

## రూ.373 కోట్లతో డైనోసార్ అస్థిపంజరాన్ని కొనుగోలు చేసిన బిలియనీర్

%వేలం రికార్డులు బద్దలు కొట్టిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిటాడెల్' అధినేత కెన్ గ్రిఫిన్

15 నిమిషాల వేలం పాటలో ఆరుగురితో పోటీపడ్డ సంపన్నుడు

చెక్కుచెదరని అతిపెద్ద డైనోసార్ అస్థిపంజరంగా గుర్తింపు



అమెరికాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిటాడెల్' వ్యవస్థాపకుడు, సీఈవో కెన్ గ్రిఫిన్ సుమారు రూ.373 కోట్లతో (44.6 మిలియన్ డాలర్లు) ఓ డైనోసార్ అస్థిపంజరాన్ని కొనుగోలు చేశారు. వేలం రికార్డులను బద్దలు కొడుతూ ఆయన ఈ డైనోసర్ అస్థిపంజరాన్ని దక్కించుకున్నారని 'న్యూయార్క్ పోస్ట్' కథనం పేర్కొంది. 'సోథెబైస్' అనే వేలం నిర్వహణ సంస్థ న్యూయార్క్‌లో బుధవారం నిర్వహించిన వేలంలో దీనిని దక్కించుకున్నారని తెలిపింది. కాగా ఆయన కొనుగోలు చేసిన డైనోసార్ అస్థిపంజరం అతి పెద్దదని, చెక్కుచెదరనిదని వివరించింది. వేలం చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక ధరకు అమ్ముడుపోయిన శిలాజ వస్తువు ఇదేనని తెలిపింది. కాగా ఈ డైనోసార్ అస్థిపంజరం దాదాపు 150 మిలియన్ సంవత్సరాల పురాతనమైనదని అంచనా వేస్తున్నారు. ఈ భారీ అస్థిపంజరానికి 'అపెక్స్' అని పేరుపెట్టారు. కొలరాడోలోని డైనోసార్ అనే ప్రాంతానికి వెలుపల మే 2022లో తవ్వకాల చేపట్టిన పాలియోంటాలజిస్ట్ జాసన్ కూపర్ దీనిని గుర్తించారు. ఇప్పటివరకు కనుగొన్న డైనోసార్ అస్థిపంజరాల్లో 'అపెక్స్' అతి పెద్దదని వేలం నిర్వహణ సంస్థ 'సోథెబైస్' పేర్కొంది. దీని ఎత్తు 11 అడుగుల (3.3 మీటర్లు), 27 అడుగుల (8.2 మీటర్లు) పొడవు ఉందని తెలిపింది. మొత్తం 319 ఎముకలు ఉంటాయని అంచనా వేయగా అందులో 254 ఎముకలు చెక్కు చెదరకుండా ఉన్నాయని తెలిపింది. కాగా 'అపెక్స్'ను దక్కించుకునేందుకు ఏకంగా ఆరుగురు పోటీపడ్డారు. 15 నిమిషాల పాటు వేలంపాట జరిగింది. కెన్ గ్రిఫిన్ అందరినీ అధిగమించి ఈ అస్థిపంజరాన్ని దక్కించుకున్నారు. నిజానికి ఈ అస్థిపంజరం 6 మిలియన డాలర్ల వరకు అమ్ముడుపోతుందని అంచనా వేశారు. కానీ ఏకంగా 44.6 మిలియన డాలర్లు పలకడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంచనా కంటే 11 రెట్లు అధిక ధర పలకడంతో రికార్డులు కూడా బద్దలయ్యాయి. కాగా ఫోర్బ్స్ ప్రకారం కెన్ గ్రిఫిన్ సంపద సుమారు 37.8 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనాగా ఉంది. ఆయన రిపబ్లికన్ పార్టీకి రెగ్యులర్‌గా డొనేట్ చేస్తుంటారని పేర్కొంది.

## బీహారీలు బాగా పనిచేస్తున్నప్పుడు.. బీహార్ ఎందుకు వెనుక ఉంది?: చిరాగ్ పాశ్వాన్



**పాట్నా:** బీహారీలు బాగా పనిచేస్తున్నప్పుడు, బీహార్ ఎందుకు వెనుక ఉంది? అని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు మనం సమాధానం వెతకాలని సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు. బీహార్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నాయకుడైన చిరాగ్ పాశ్వాన్, ఆ రాష్ట్ర సమస్యలపై శనివారం స్పందించారు. పీటీఐతో మాట్లాడిన ఆయన బీహార్‌లో పెరుగుతున్న నేరాలు, వలసలపై ఆందోళన వ్యక్తం చేశారు. వలసలను అరికట్టడానికి సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగడానికి ఒక విజన్ అవసరమని స్పష్టం చేశారు. 'సమస్య ఏమిటంటే, ఒక విజన్ ఉండాలి. దానిని అమలు చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్‌కు ప్రత్యేక కేటగిరీ హోదా డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. అయితే నీతి ఆయోగ్ సిఫార్సులు ఈ డిమాండ్‌కు విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ వంటి ప్రత్యామ్నాయం ఇవ్వాలని ఆయన అన్నారు. మరోవైపు బీహార్‌లో ఇటీవల 15 వంతెనలు కూలడంపై చిరాగ్ పాశ్వాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన సమస్య అని తెలిపారు. 'ఎక్కడో అవినీతి జరిగింది. రాజీ కుదిర్చారు. అప్పుడు ప్రభుత్వంలో ఎవరున్నారన్న దానిపై రాజకీయం చేయడం నాకు ఇష్టం లేదు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నాం. అలా జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. ఎవరు బాధ్యులైనా బాధ్యత వహించాలి, శిక్షించాలి. తద్వారా భవిష్యత్తుకు ఒక ఉదాహరణ ఏర్పడుతుంది' అని అన్నారు.